సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 21 డిసెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 61

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య శుద్ధ పాడ్యమి ఉ.8.12, పూర్వాషాఢ తె.3.06, వర్జ్యం ఉ.11.33 నుంచి 1.16 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.53 నుంచి 4.37 వరకు

## బెంగాల్‌లో విజయానికి ద్వారాలు

● బీహార్ ఫలితాలు బీజేపీకి మార్గసూచనలు ● బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ ● టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని తీవ్ర విమర్శలు



6 లో

బిహార్ ఎన్నికల ఫలితాలు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కొత్త ద్వారాలు తెరిచాయని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నదియా జిల్లా తహెర్‌పుర్‌లో నిర్వహించిన బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు. ప్రసంగంలో ప్రధాని మోదీ బంగాల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబాటుతో బాధపడుతున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాలకు ఆధునిక కనెక్టివిటీ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రహదారులు, రైల్వేలు, డిజిటల్ మౌలిక వసతుల ద్వారా బంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.

## సామాజిక అసమానతలు రూపుమాపే ఆయుధం విద్య

● నైపుణ్యం, మానవ విలువలు ఉన్న విద్యను అందించడమే మా లక్ష్యం ● దీర్ఘకాల అభివృద్ధికి మానవ మూలధనం లోతైన పునాది ● లయోలా విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




2 లో

సమాజంలో పాతుకుపోయిన అసమానతలను రూపుమాపమే ప్రధాన ఆయుధం విద్య మాత్రమేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన మేడ్చల్ జిల్లా సుచిత్ర లోని లయోలా అకాడమి విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు, మైనంపల్లి హనుమంతరావు , తెలంగాణ ఉద్యమ కారుడు గాదె ఇన్నయ్య తో పాటు లయోలా అకాడమికి చెందిన డా.కేపీ స్టానిషలవ్స్, ఎస్‌జే, ఏ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నైపుణ్యం తోపాటు మానవ విలువలు కలిగిన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యమని డిప్యూటీ సీఎం తెలిపారు.

## ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్

● గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించింది ● పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసింది ● కేంద్ర నిర్ణయాలను తప్పుపట్టిన సోనియాగాంధీ



6 లో

## ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల

● కానరాని ట్రంప్ ఫొటోలు, డాక్యుమెంట్లు ● అమ్మాయిలతో మైఖేల్ జాక్సన్, బిల్ క్లింటన్! ● ట్రంప్ ఫొటోలను కావాలనే దాచారంటున్న విపక్ష డెమొక్రాట్లు ● చట్టానికి లోబడే ఫైల్స్‌లో మార్పులు చేస్తున్నామన్న అమెరికా న్యాయశాఖ




6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

● ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి ● నెలాఖరులోపు జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి ● రవాణా, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలులో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

● రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా? ● ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం ● ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు ● రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి ● వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి ● అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



2 లో

## అంతా ఇంతే!




మీది ఉడుంపట్టు సార్, పట్టుపడితే సాధిస్తారు !

## పర్యావరణాన్ని పరిరక్షించాలి

● భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలి ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ద్వారా తగ్గిన వ్యాధులు ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



2 లో

ఏలూరు జిల్లా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని పర్యావరణం లో అవకాశాలు అనే థీమ్ తో కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. చీపుర్లు చేత బట్టి గ్రామస్తులతో కలిసి రహదారులను శుభ్రం చేశారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు.

## గాంధీ కుటుంబం పేరు చెబితే బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు




2 లో

● గాడ్సేని పూజించే వారు కాబట్టే గాంధీ పేరు తొలగించారు ● కేంద్ర వైఖరిపై నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ ఎంజీ రోడ్లో పీసీసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేశు క్మార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, జూపల్లి కృష్ణారావు, వివేక్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే నవీన్యాదవ్, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ అపర భగీరథుడు

● అమరజీవి జలధార - ఆంధ్ర ప్రజల జీవధార ● చంద్రబాబు ఆలోచన - పవన్ కల్యాణ్ ఆచరణ



2 లో

తాగునీరు లేక తల్లడిల్లుతున్న వేలాది గ్రామాలలోని కోటి 21లక్షల కుటుంబాలకు మంచినీరు అందించే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందడుగు వేసి మరో చరిత్ర సృష్టించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ఉమ్మడి జిల్లాలలో నిర్మితమవనున్న 5 ప్రాజెక్టులకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ద్వారా డీసీఎం సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. తద్వారా పురాణాలలో గంగానదిని దివి నుంచి భువికి తెచ్చిన అపర భగీరథుడిని తలపింపజేశారని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 68 లక్షల కుటుంబాలకు తాగు నీరు సరఫరా ధ్యేయంగా శ్రీ పొట్టి శ్రీరాములు పేరిట రూపొందించిన జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ శనివారం నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో శంకుస్థాపన చేశారు.




# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

● రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా? ● ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం ● ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు ● రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి ● వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి ● అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనకాపల్లి జిల్లా, తాళ్లపాలెం, డిసెంబర్ 20: రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు...ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

**అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు**

ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ**

'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి**

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరాము. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు రూ.10,000కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం అన్నారు.

**ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది**

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.






# వివేకానంద ఆశయాలతో యువత ముందుకు సాగాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల 'యువ కార్యక్రమం' యువతకు గొప్ప స్ఫూర్తిని అందించిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గుంటూరు జిల్లా కేఎల్ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో నిర్వహించిన యువజన ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర యువ సంకల్ప్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన యువతకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారతదేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, రానున్న కాలంలో ప్రపంచాన్ని శాసించే శక్తి దేశ యువతదేనని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇవి ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరంగా కొనసాగాలని సూచించారు. యువత తమ చేతుల్లో ఉన్న భవిష్యత్తును సక్రమంగా తీర్చిదిద్దుకుంటూ, మంచి పనులు చేస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. రానున్న రోజుల్లో యువత నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండదండలు అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమయంలో రాజధాని లేక రాష్ట్రం ఎంతో బాధను అనుభవించిందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాజధాని నిర్మాణాన్ని చేపట్టి రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం అభివృద్ధికి నిదర్శనమని, రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం జరగనుందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రానికి కంపెనీల రాకతో ఆ లక్ష్యాన్ని తప్పక సాకారం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్. భరణి, కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు యువ న్యాయవాదికి బిజినెస్ వరల్డ్ లీగల్ అవార్డు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శుక్రవారం న్యూఢిల్లీ లో బిజినెస్ వరల్డ్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది బి. శ్రవంత్ శంకర్ బిజినెస్ వరల్డ్ లీగల్ 40 అండర్ 40 అవార్డు అందుకున్నారు. ఇది న్యాయ, వ్యాపార రంగాల మధ్య నిర్వహించే ఒక గౌరవప్రదమైన కాన్ క్లేవ్ కార్యక్రమం. ప్రతి సంవత్సరం 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన దేశవ్యాప్తంగా ప్రముఖ 40 మంది న్యాయవాదులను, సుదీర్ఘ నామినేషన్ ప్రక్రియ మరియు ఇంటర్వ్యూల ఆధారంగా, సీనియర్ అడ్వకేట్లు, కార్పొరేట్ జనరల్ కౌన్సెల్లు, ప్రముఖ లా ఫర్మ్ మేనేజింగ్ పార్ట్నర్లతో కూడిన ఎంపిక కమిటీ ద్వారా ఎంపిక చేసి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి న్యాయమూర్తి జస్టిస్ నజ్మీ వజీరీ భారతదేశం మాజీ అదనపు సాలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ సహా అనేకమంది ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ప్రభుత్వ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం తీసుకునే విధాన పర నిర్ణయాలను మీడియా సరైన అవగాహనతో ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం వి.ఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియం సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల పని వేళలపై తీసుకున్న నిర్ణయాలు వారి సంక్షేమానికి దోహదపడతాయని మంత్రి వ్యాఖ్యానించారు. కార్మికుల పని వేళలు వారికి కుటుంబంతో గడిపే సమయాన్ని, అధిక వేతనాన్ని అందుబాటులోకి తెస్తాయన్నారు. జర్నలిస్టులు కూడ కార్మికులే అని మంత్రి పేర్కొన్నారు. అయితే, వీరు అన్ని పరిస్థితుల్లోను పనిచేయడానికి సిద్ధపడే ప్రత్యేక కార్మికులని మంత్రి అన్నారు. అవినీతిని వెలుగులోకి తెచ్చే క్రమంలో పాత్రికేయులు పలురకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా తనపై వొచ్చే వార్తలు తమ పరిస్థితులు, అభిప్రాయాలు చక్కదిద్దుకునేందుకు ఒక మార్గం గా భావిస్తామని ఆయన చెప్పారు. ఆర్.డి.ఓ శ్రీమతి డి. అఖిల మాట్లాడుతూ వివిధ అంశాలపై పత్రికా కథనాలు ద్వారా తాము పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగామని అన్నారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు.సభకు అధ్యక్షత వహించిన ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరులకు సమానంగానే పాత్రికేయులకు "స్వేచ్ఛ" వుంటుందని గమనించాలని సూచించారు. ప్రజల హక్కులను కాపాడే రీతిలో పాత్రికేయులు తమ భావప్రకటన స్వేచ్ఛను వినియోగించాలని అన్నారు. జర్నలిస్టుల తమ జీవితాంతం కొత్తవిషయాలు నేర్చుకుంటూనే వుండాలని సూచించారు. రాసే అంశం పై అవగాహన తోపాటు క్లుప్తంగా రాయడం అలవర్చుకోవాలి అన్నారు. "చందమామ" మాస పత్రికలో కథలను క్లుప్తీకరణ కు మంచి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. "సత్యం ఫౌండేషన్" అధ్యక్షులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థి గా అధ్యయనం చేస్తూండాలన్నారు. విలేఖరులు చేసే విమర్శలను ప్రతి ఒక్కరు పాజిటివ్ గా తీసుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల యూనియన్ నాయకులు శ్రీ స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇందుకు సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ను సత్కరించారు. తొలిరోజు పునశ్చరణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్టులు పెద్దాడ నవీన్ "సంక్షోభం నుంచి స్వావలంబన వైపు" అంశంపై, డి. సోమసుందర్ "గ్రామీణ వార్తలు- కథనాలు అంశం పై, విజయకుమార్ కుర్రా " కృత్రిమ మేధ"అంశంపై పునశ్చరణ తరగతులు నిర్వహించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

● భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలి ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ద్వారా తగ్గిన వ్యాధులు ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి




ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని పర్యావరణం లో అవకాశాలు అనే థీమ్ తో కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. చీపుర్లు చేత బట్టి గ్రామస్తులతో కలిసి రహదారులను శుభ్రం చేశారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 సంకల్పంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్జీఓలు, కార్పొరేటు సంస్థలు, విద్యార్థులు, యువత, సేవా సంస్థలు, స్వచ్ఛందంగా పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ఈ రోజున స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అనకాపల్లి జిల్లాలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఆరు నెలలుగా జరుగుతున్నాయని, ఒక్కరోజు చేస్తే ఫలితాలు రావని క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహించుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు. రూ 30 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, బలహీనులు అవుతారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్సలు కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభపరిణామం అన్నారు.పరిసరాలు అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వలు కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత, అప్రమత్తంగా ఉన్నట్లయితే జబ్బులన్నీ మాయంఅవుతాయని అన్నారు. అనారోగ్యానికి గురికానివారి జీవితకాలం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆలోచన చెయ్యాలని అన్నారు వ్యక్తిగత, పరిసర పరిశుభ్రతపై గతంలో కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు.

నూజివీడు నియోజకవర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు ద్వారా వీధులు పూర్తిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఆలోచనలు... అభివృద్ధికి మార్గాలు

● నిధుల్లేకుండా పథకాలు పెట్టొచ్చు... ప్రభావం చూపొచ్చు ● విద్యార్థుల పైనే ప్రభుత్వం ఆశలు ● రాష్ట్ర వ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ చొరవను అభినందించిన సీఎం

(సూర్య స్టేట్ బ్యూరో కరస్పాండెంట్ ) : చిన్న చిన్న ఆలోచనలు ఒక్కో సందర్భంలో అభివృద్ధికి బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం పరిశీలించారు. పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపొందిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా ప్రారంభిస్తున్నానని ముఖ్యమంత్రి తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థినులతో ముఖ్యమంత్రి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టాం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా చదువుకోవాలి. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయి. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. డబ్బులను ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండానే ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఇలాంటి వినూత్నమైన ఆలోచనలతో మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు రావాలని కోరుతున్నాను. తల్లితండ్రులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యార్థుల పైనే ఆశలు పెట్టుకుంది. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించాం. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నాం. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా రాష్ట్రానికి చెందిన ఆస్తి. విద్యార్థులు నాలెడ్జి ఎకానమీలో భాగం కావాలి. మంచి ఉపాధి, ఉద్యోగాల్లో విద్యార్థులంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తాం. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండేలా మంచి పౌష్టికాహారం ఇస్తున్నాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్య శాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కొన్ని ఆలోచనలు అందరిలోనూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయి. అలాంటి కార్యక్రమమే ముస్తాబు. అందుకే దీన్ని అన్ని చోట్ల అమలు చేయాలని నిర్ణయించాం."అని ముఖ్యమంత్రి అన్నారు.

# అపర భగీరథుడు డిప్యూటీ సీఎం పవన్

● అమరజీవి జలధార - ఆంధ్ర ప్రజల జీవధార ● చంద్రబాబు ఆలోచన - పవన్ కల్యాణ్ ఆచరణ ● ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు




తాగునీరు లేక తల్లడిల్లుతున్న వేలాది గ్రామాలలోని కోటి 21లక్షల కుటుంబాలకు మంచినీరు అందించే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందడుగు వేసి మరో చరిత్ర సృష్టించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ఉమ్మడి జిల్లాలలో నిర్మితమవనున్న 5 ప్రాజెక్టులకు అమరజీవి జలధార అని నామకరణం చేయడం ద్వారా డీసీఎం సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. తద్వారా పురాణాలలో గంగానదిని దివి నుంచి భువికి తెచ్చిన అపర భగీరథుడిని తలపింపజేశారని ఆయన వ్యాఖ్యానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 68 లక్షల కుటుంబాలకు తాగు నీరు సరఫరా ధ్యేయంగా శ్రీ పొట్టి శ్రీరాములు పేరిట రూపొందించిన జె.జె.ఎం.వాటర్ గ్రిడ్ పథకం నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ శనివారం నిడదవోలు నియోజక వర్గం పెరవలిలో శంకుస్థాపన చేశారు.దీనిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పూర్వ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు స్పందించి మాట్లాడుతూ, తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దీక్షబూని ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు 'అమరజీవి' పొట్టి శ్రీరాములు పేరును అనునిత్యం ప్రతి ఒక్కరూ తలచుకొనేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. పెనుగొండ జిల్లాకు వాసవీ పెనుగొండగా నామకరణం చేయడం.. వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం రోజును ప్రభుత్వ పండుగగా ప్రకటించడంతో పాటు ఆర్యవైశ్యులకు అన్ని రంగాలలో పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు.






# జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్‌గా వి.ఐ.టి సబ్ పోస్ట్ ఆఫీస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు పోస్టల్ డివిజన్ లో విట్ సబ్ పోస్ట్ ఆఫీస్ ను ఆధునీకరణ చేసి జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్ గా మార్చడం జరిగింది. ఈ పోస్ట్ ఆఫీస్ ను శనివారం కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రారంభించారు. జెన్ జెడ్ పోస్ట్ ఆఫీస్ లు సంప్రదాయ పోస్టల్ కార్యాలయాలను యువత కేంద్రంగా, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సేవా కేంద్రాలుగా మార్చడం లక్ష్యంగా రూపొందించడం జరిగింది. సులభంగా అందుబాటులో ఉండే విధంగా, విద్యార్థులకు అనుకూలమైన ప్రజా సేవలను అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. సాంకేతికత ఆధారిత, వినియోగదారుడి కేంద్రీకృత పరిష్కారాలను స్వీకరించడం ద్వారా యువతలో మారుతున్న అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా పోస్టల్ సేవలను అందుబాటులోకి తేవడం జరుగుతుంది. జెన్ జెడ్ పోస్టాఫీస్ను ప్రత్యేకంగా జనరేషన్ జెడ్ యువత అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇందులో ఆధునిక వాతావరణం, డిజిటల్ చెల్లింపు సదుపాయాలు, సరళీకృత సేవల అందింపు విధానాలు, ఒకే చోట పోస్టల్, బ్యాంకింగ్, బీమా సేవలను సమగ్రంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. లి రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, ఈ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్మెంట్ నిలుస్తుందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ రావడం వల్ల ఎక్కడెక్కడ ఏం జరుగుతుంది సులభంగా తెలుస్తుందని, కేవలం లెటర్స్ బట్వాడాకే పరిమితం కాకుండా కాకుండా ఈ కామర్స్ ప్లాట్ ఫాం గా మార్చామని తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ విధులు సజావుగా నిర్వహించేలా చూస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బి.పి శ్రీదేవి, విట్ వైస్ ఛాన్సలర్ డా. పి అరుల్ మాజీవర్మన్, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, విట్ రిజిస్ట్రార్ ఎం.జగదీష్ చంద్ర, విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డా. వి. ఉపేందర్, పోస్టల్ సూపరింటెండెంట్ మధుర వాణి, పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

**నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)**

## అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660001337750<br>మల్లెపోగు జయలక్ష్మి, మల్లెపోగు మధు | 16-Aug-24 Rs. 6,73,871/- 12-ఆగస్టు-24 నాటికి ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>ప్రాపర్టీ బేరింగ్ సర్వే నెం-77, ఇంటి నెం-9-210A, అసెస్మెంట్ నెం-1599, గోవిందపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ, సిరివెళ్ల మండలం, నంద్యాల జిల్లా సిరివెళ్ల సబ్-రిజిస్ట్రేషన్. తూర్పు: మల్లెపోగు శివన్న ఇల్లు, పడమర: మల్లెపోగు సుబ్బరాయుడు ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: హైస్కూల్ కాంపౌండ్ వాల్ | | |
| (Loan A/C No.) 23660000160967<br>మీసాల లక్ష్మీదేవి, మీసాల రాధాకృష్ణయ్య | 28-Nov-24 Rs. 8,87,568/- 13-నవంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>ఆస్తి సర్వే నెం. 151, ఇంటి నెం. 2/92B, టి లింగందిన్నె గ్రామపంచాయతీ మరియు గ్రామం, రుద్రవరం మండలం, నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లా. ఇంటి నెం. 2/92B, సర్వే నెం. 151 ద్వారా కవర్ చేయబడింది, విస్తీర్ణం 177.77 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 450 చదరపు అడుగులు. కొలతలు తూర్పు-పడమర 40 అడుగులు, ఉత్తరం-దక్షిణం 40 అడుగులు, మొత్తం విస్తీర్ణం 177.77 చదరపు గజాలు. తూర్పు: రహదారి, పడమర: రంగస్వామి స్థలం, ఉత్తరం: హరివర్ధన పునాది మట్టం, దక్షిణం: లక్ష్మీదేవి ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660000565595<br>గద్దగొల్ల బాల రాజు, గద్దగొల్ల లక్ష్మీ | 28-Nov-24 Rs. 8,20,607/- 13-నవంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఇరవై వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి సర్వే నెం-240/1 B1A, H.No-3-3A, అసెస్మెంట్ నం-650, 3వ వార్డు, గుండుపాప్ల గ్రామ పంచాయితీ మరియు గ్రామం, దొర్నిపాడు మండలం, నంద్యాల జిల్లా, కోయిల్‌కుంట్ల జిల్లా ఉప-నమోదు జిల్లా, జిల్లా రిజిస్ట్రేషను జిల్లా, విస్తీర్ణం-0-03 సెంట్లు లేదా 146 చ.గజాలు, బిల్ట్ అప్ ఏరియా Gf:550 చదరపు అడుగులు తూర్పు: చాకలి మద్దిలేటి స్థలం, పడమర: అంబరపు బాల గుర్రప్ప స్థలం, ఉత్తరం: గుంటికె శేకెన్స, దక్షిణం: రాస్తా | | |
| (Loan A/C No.) 23660000351768<br>గుడిపెల అశోక్, ముసలి శైలజ | 28-Feb-25 Rs. 7,33,470/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఏడు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందలడెబ్బై రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి అసెస్మెంట్ నెం 386, పుసులూర్ గ్రామపంచాయతీ & గ్రామం, నంద్యాల మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్ రెగ్ జిల్లా, నంద్యాల ప్రాంతం. డిస్ట్ హౌస్ నెం. అసెస్మెంట్ నెం 386 సర్వే నెం 407 విస్తీర్ణం 109.555 చ.గజాలు బిల్డప్ ఏరియా Gf 700 చదరపు అడుగులు తూర్పు నుండి పడమర 34 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం 29 అడుగులు మొత్తం 109.555 చ.క. యార్డ్స్ ఈస్ట్: హౌస్ ఆఫ్ గుడిపెల లక్ష్మయ్య , వెస్ట్: ఓపెన్ సైట్ ఆఫ్ గుడిపెల రామాంజనేయులు , ఉత్తరం: రాస్తా , దక్షిణం: హౌస్ ఆఫ్ యెడ్ల ల వెంకటేశ్వర్లు | | |
| (Loan A/C No.) 23660000763713<br>నల్లబోతుల సింహము, నల్లబోతుల వెంకటభారతి | 28-Feb-25 Rs. 8,84,499/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి సర్వే నెం. 61/1 ఇంటి నం. 1-68 డి అసెస్మెంట్ నంబర్ 168 ఆర్ నాగులవరం గ్రామం రుద్రవరం మండలం నంద్యాల జిల్లా పరిమితులు ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా ఇంటి సంఖ్య 1-68D అసెస్మెంట్ నెం. 168 సర్వే నెం. 61/14 పైకి విస్తీర్ణం 196 చదరపు గజాల బిల్ట్ అప్ ఏరియా Gf 650 చదరపు. అడుగులు తూర్పు పడమర వైపు 42 అడుగులు ఉత్తర దక్షిణం వైపు 42 అడుగులు తూర్పు: రాస్తా, పడమర: నిమ్మలయాల నాగరాజు ఇల్లు, ఉత్తరం: మల్ల కిట్టు స్థలం, దక్షిణం: రాస్తా | | |
| (Loan A/C No.) 22660000737154 & 23660001064321<br>జిల్లెల్ల చిన్న కేశవులు, జిల్లెల్ల స్వర్ణ లత | 28-Feb-25 Rs. 11,89,626/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి యొక్క పూర్తి ఆస్తి వివరాలు: ఇంటి నెం. 6-114, సర్వే నెం. 609/3, 6వ వార్డు, జిల్లేల గ్రామ పంచాయతీ మరియు గ్రామం, గోపవరం మండలం, నంద్యాల జిల్లాలో ఉన్నది. ఇంటి నెం. 6-114 ద్వారా కవర్ చేయబడినది. అసెస్మెంట్ నెం. 874, సర్వే నెం. 609, విస్తీర్ణం: 0-03 సెంట్లు లేదా 145.2 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం: 800 చదరపు అడుగులు. సరిహద్దులు:- తూర్పు: జిల్లేల జయన్న స్థలం, పడమర: జిల్లేల చిన్న చెంచన్న స్థలం, ఉత్తరం: 1 గజం రహదారి, దక్షిణం: జిల్లేల బాల ఓబన్న స్థలం. | | |
| (Loan A/C No.) 23660000074239 & 24660000265178<br>ఓక్ శాంత కుమారి, ఓక్ సంజీవ రాయుడు | 29-Mar-25 Rs. 7,56,553/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల యాభై ఆరు వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 407/1A ఇంటి నెం. 28-845-G5-1 అసెస్మెంట్ నెం. 1017016934 విశ్వనగర్ ప్రాంతం నంద్యాల మున్సిపల్ పరిధి మరియు మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా ఇంటి నెం. 28-845-G5-1 సర్వే నెం. 407/1A విస్తీర్ణం 51.30 చదరపు గజాలు నిర్మిత ప్రాంతం 386 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 51.30 చదరపు గజాలు తూర్పు: ఓక్ సత్యం గారి అదే ఇంటి మధ్య భాగం, పడమర: బత్తుల సదాశివుడు గారి ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నసరి నారాయణ గారి ఇల్లు | | |
| (Loan A/C No.) 23660000170438 & 23660002191293<br>అన్నపురెడ్డి సునీత, అన్నఉరెడ్డి శేఖర్ | 29-Mar-25 Rs. 11,32,840/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 120/1, ఇంటి నెం. 2-212, 2వ వార్డు, ఎం. చింతకుంట గ్రామ పంచాయతీ మరియు గ్రామం, గోసుపాడు మండలం, నంద్యాల జిల్లా, సిర్వెల్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లాలో ఉంది. ఇంటి నెం. 2-212, అసెస్మెంట్ నెం. 329, సర్వే నెం. 120/1, విస్తీర్ణం 161.33 చదరపు గజాలు, నిర్మాణ విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ 800 చదరపు అడుగులు, ఆర్‌సిసి నిర్మాణం. తూర్పు-పడమర 33 అడుగులు, ఉత్తర-దక్షిణం 44 అడుగులు. తూర్పు: పుగులయ్య ఇల్లు, పడమర: నక్క సల్మాన్ ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: యాకోబు ఇల్లు. | | |
| (Loan A/C No.) 23630000057682<br>గుండి పెద్ద చెన్నయ్య, నెగల చెన్నమ్మ | 04-Apr-25 Rs. 7,76,978/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>నంద్యాల మండలం, నంద్యాల జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, పులిమద్ది గ్రామ పంచాయితీ మరియు గ్రామం, 3వ వార్డులో ఉన్న ఇంటి నెం. 3-80 గల ఇంటి స్థలం యొక్క ఆస్తి వివరాలు: ఇంటి నెం. 3-80, సర్వే నెం. 191/A1, విస్తీర్ణం 149.33 చదరపు గజాలు, తూర్పు-పడమర వైపు 28 అడుగులు, ఉత్తర-దక్షిణ వైపు 48 అడుగులు, మొత్తం విస్తీర్ణం 149.33 చదరపు గజాలు. తూర్పు: గుండి సువార్తయ్య ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: పి. రాజు ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000556183<br>పరదేశి సుధామణి, పరదేశి యేసేపు | 08-Jul-25 Rs. 6,09,391/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల తొమ్మిది వేల మూడు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం 291/3, ఇంటి నెం 5-128, చాబోలు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, 5వ వార్డు, నంద్యాల మండలం మరియు నంద్యాల జిల్లా, నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లాలో ఉంది. ఇంటి నెం 5-128, అసెస్మెంట్ నెం 928, సర్వే నెం 291/3, విస్తీర్ణం 0-01.750 సెంట్లు లేదా 84.7 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం గ్రౌండ్ ఫ్లోర్ 550 చదరపు అడుగులు. కొలతలు తూర్పు-పడమర వైపు 44 అడుగులు, ఉత్తర-దక్షిణ వైపు 17.4 అడుగులు. మొత్తం విస్తీర్ణం 0-01.750 సెంట్లు లేదా 84.7 చదరపు గజాలు. తూర్పు: సిసి రోడ్డు, పడమర: పరదేశి సమాధానమ్మ ఇల్లు, ఉత్తరం: పరదేశి సుధాకర్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000058490<br>భాష్యం ఈడిగ లలిత, భాష్యం ఈడిగ సుధాకర్ | 01-Jul-25 Rs. 7,57,357/- 30-జూన్-25 నాటికి ఏడు లక్షల యాభై ఏడు వేల మూడు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం 946/U5 ఇంటి నెం 4-39 అసెస్మెంట్ నెం 372 కనల గ్రామపంచాయతీ మరియు గ్రామం నంద్యాల మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా. ఇంటి నెం 4-39, సర్వే నెం 946/U5 పరిధిలో ఉంది. విస్తీర్ణం 112 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 600 చదరపు అడుగులు. కొలతలు తూర్పు పడమర ఉత్తర వైపు 64 అడుగులు తూర్పు పడమర దక్షిణ వైపు 64 అడుగులు ఉత్తర దక్షిణం తూర్పు వైపు 16 అడుగులు ఉత్తర దక్షిణం పడమర వైపు 15.6 అడుగులు విస్తీర్ణం 112 చదరపు గజాలు తూర్పు: రోడ్డు, పడమర: పిసి రామకృష్ణ స్థలం, ఉత్తరం: టి పెద పుల్లన్న ఇల్లు, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 23660000065446<br>గజ్జెల ఉషాబాబు, గజ్జెల రాజమ్మ | 27-Mar-25 Rs. 7,58,483/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 141/1, ఇంటి నెం. 1-68-బి 1వ వార్డ్ రాయమల్‌పురం గ్రామపంచాయతీ & గ్రామం నంద్యాల మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా నంద్యాల జిల్లా ఇంటి నెం. 1-68-బి సర్వే నెం. 141/12 ఇంటి నెం. గజాలు. బిల్ట్ అప్ ఏరియా 288 చదరపు. అడుగులు (Rcc) కొలతలు : తూర్పు - పడమర 35 అడుగులు. ఉత్తరం - దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 128.33 చ. గజాలు. తూర్పు: పర్వపు సుబ్బరాయుడు ఇల్లు, పడమర: కాలేగారి భాస్కర్ ఇల్లు, ఉత్తరం: రాస్తా, దక్షిణం: అల్వకొండ సుబ్బన్న ఇల్లు | | |
| (Loan A/C No.) 23660000471782<br>కొత్తకోట సుశీలమ్మ, కె అవుల్లయ్య | 29-Mar-25 Rs. 8,13,050/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల పదమూడు వేల యాభై రూపాయలు మాత్రమే | 15-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 704, ఇంటి నెం. 1-142 అసెస్మెంట్ నెం. 506 బోయలకుంట్ల గ్రామ పంచాయితీ & గ్రామం సిర్వెల్ల మండలం నంద్యాల జిల్లా సిరివెళ్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా. ఇంటి నెం. 1-142 అసెస్మెంట్ నెం. 506 సర్వే నెం. 704 ఎక్సెంట్ ఎసి ద్వారా కవర్ చేయబడింది. 0.06 సెంట్లు లేదా 290.04 చ. గజాల బిల్ట్ అప్ ఏరియా Gf: 800 చదరపు అడుగులు. మొత్తం విస్తీర్ణం ఎసి. 0.06 సెంట్లు లేదా 290.04 చ. గజాలు. తూర్పు: రాస్తా, పడమర: రాస్తా, ఉత్తరం: దాసరి శ్రీనివాసులు & సీతారాముడు, దక్షిణం: రాస్తా | | |
| (Loan A/C No.) 23660002070392 & 24660002096141<br>దొడ్డ వెంకట నాగలక్ష్మి, దొడ్డ బాబి | 21-Jan-25 Rs. 9,44,427/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ, తోట్లవల్లూరు మండలం, యాకమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నార్త్ వల్లూరు గ్రామంలో, ఆర్.ఎస్.నెం. 3/3, డోర్ నెం. 1-5 గల 198.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి భవనంతో కూడిన భూమి యొక్క ఆస్తి వివరాలు: తూర్పున: పంచాయతీ రోడ్డు, పడమరన: పాథూరి ప్రసాద్ గారి ఆస్తి, ఉత్తరాన: అద్దేపల్లి మహేష్ గారి ఆస్తి, దక్షిణాన: ఈశ్వర రావు గారి ఆస్తి. | | |
| (Loan A/C No.) 23660001971193<br>పామర్తి అఖిల్, వీరంకి సుచరిత | 08-May-25 Rs. 6,68,031/- 08-మే-25 నాటికి ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, ఉంగుటూరు సబ్ రిజిస్ట్రీ పరిధిలోని తరిగొప్పుల గ్రామం, తరిగొప్పుల గ్రామ పంచాయతీ ప్రాంతంలో గల సర్వే నెం. 259/2A, అసెస్మెంట్ నెం. 329, ఇంటి నెం. 2-129లో ఉన్న 48.5 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. దీనికి తూర్పున: ఉమ్మడి దారి, పడమరన: తెన్నేటి సోములు గారి ఆస్తి, ఉత్తరాన: తెన్నేటి రవి మరియు ఇతరుల ఆస్తి, దక్షిణాన: బోలెమ్ సుబ్రహ్మణ్యం గారి ఆస్తి సరిహద్దులుగా ఉన్నాయి. | | |
| (Loan A/C No.) 22660001088447<br>షేక్ బాజి, షేక్ బుజ్జి | 27-May-25 Rs. 8,70,056/- 26-మే-25 నాటికి ఎనిమిది లక్షల డెబ్బై వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>145.1/2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి, ఇండెక్స్ నెం. 226/3, ఇంటి నెం. 3-154, తుమ్మపూడి గ్రామం, తుమ్మపూడి శివారు రేవంద్రపాడు గ్రామ పంచాయతీ పరిధి, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలో ఉన్న ఆర్‌సిసి ఇల్లు, దీనికి సరిహద్దులు: తూర్పు: 1.1/2 గజాల వెడల్పు గల ఉమ్మడి గల్లీ, పడమర: పఠాన్ సలాం గారి ఆస్తి, ఉత్తరం: కొల్లూరి శ్రీనివాస రావు గారి ఆస్తి, దక్షిణం: పఠాన్ బాబు ఖాన్ గారి ఆస్తి. | | |
| (Loan A/C No.) 23660000576394<br>చల్లా నాగ ప్రసాద్, చల్లా నాగమణి | 15-May-25 Rs. 5,95,634/- 15-మే-25 నాటికి ఐదు లక్షల తొంబై ఐదు వేల ఆరు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, పాయంకాపురం, న్యూ రాజీవ్ నగర్‌లో గల, డోర్ నెం. 77-265-75, ప్లాట్ నెం. 1175, పాత అసెస్మెంట్ నెం. 166277, ప్రస్తుత అసెస్మెంట్ నెం. 1073077409, ఆర్.ఎస్.నెం. 34పి, 35 మరియు 38లో ఉన్న, 40.0 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి భవనంతో కూడిన స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా, దీనికి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 1174, పడమర: ప్లాట్ నెం. 1176, ఉత్తరం: ప్లాట్ నెం. 1180, దక్షిణం: రోడ్డు. | | |
| (Loan A/C No.) 24660001708339<br>పరిసిపోగు లాజర్ నిమ్మకూరి మేరీ శైలజ | 28-Feb-25 Rs. 7,46,455/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>కృష్ణా జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, జాగీరు మచ్చవరం గ్రామంలోని వాంబే కాలనీలో గల ఎన్.టి.ఎస్ నెం. 12, ప్లాట్ నెం. జి-438, రెవెన్యూ వార్డ్ నెం. 16, బ్లాక్ నెం. మరియు డోర్ నెం. 21-10-2/1A-100 వద్ద ఉన్న 40.0 చదరపు గజాల స్థలంలో గల ఆస్తికి గల సరిహద్దులు: తూర్పు: జి/439, పడమర: జి/437, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జి/471. | | |
| (Loan A/C No.) 24660001601930<br>బేతపూడి పుల్లారావు, బేతపూడి సంధ్యా రాణి | 08-Jul-25 Rs. 10,73,120/- 08-జూలై-25 నాటికి పది లక్షల డెబ్బై మూడు వేల నూట ఇరవై రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, నవులూరు గ్రామం, నవులూరు గ్రామ పంచాయతీ పరిధిలో, సర్వే నెం. 199/A, అసెస్మెంట్ నెం. 1023041342, ఇంటి నెం. 21-3-450/2 వద్ద ఉన్న 146.6 చదరపు గజాల స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజారు 33.0 అడుగులు, పడమర: తంగిరాల రాజు గారి ఆస్తి 33.0 అడుగులు, ఉత్తరం: కనపాల సుధాకర్ గారి ఆస్తి 40.0 అడుగులు, దక్షిణం: యెండ్లూరి యేసు మరియమ్మ గారి ఆస్తి 40 అడుగులు. | | |
| (Loan A/C No.) 23250000020246<br>వేములవాడ సాంబశివరావు వేములవాడ పావని | 07-Mar-25 Rs. 12,30,484/- 24-02-2025 నాటికి పన్నెండు లక్షల ముప్పై వేల నాలుగు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>కృష్ణా జిల్లా, వుయ్యూరు మండలం, వుయ్యూరు సబ్ రిజిస్ట్రీ పరిధిలోని కటూరు గ్రామం, కటూరు గ్రామ పంచాయతీ ప్రాంతంలో, సర్వే నెం. 205/1లో, ఇంటి నెం. 6-42 గల 152.0 చదరపు గజాల స్థలంలో ఉన్న ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు 25 అడుగులు, పడమర: బోలిశెట్టి పద్మ గారి ఆస్తి 25.0 అడుగులు, ఉత్తరం: ఇతరుల ఆస్తి 55.0 అడుగులు, దక్షిణం: కటూరు సుబ్బారావు గారి ఆస్తి 55.0 అడుగులు. | | |

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23250000022093<br>నట్టా త్యాగరాజు జ్యోతి నట్టా | 15-Mar-25 Rs. 15,39,018/- 14-మార్చి-25 నాటికి పదిహేను లక్షల ముప్పై తొమ్మిది వేల పద్దెనిమిది రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, ఇందుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందుపల్లి గ్రామంలో, ఆర్.ఎస్. నెం. 267/12A, అసెస్మెంట్ నెం. 519, డోర్ నెం. 3-119 వద్ద ఉన్న 387.2 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం గల ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: 6.0 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి, కాలువ, పడమర: పాలపాటి ప్రసాద్, కొండ్రు కృపమ్మల ఆస్తి, ఉత్తరం: అడ శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం: ముసునూరి నిర్మల కుమారి ఆస్తి. | | |
| (Loan A/C No.) 22660000381432<br>చబోలి రామలింగం, సుగురు శ్రావణి | 18-Jul-24 Rs. 7,80,490/- 17-జూలై-24 నాటికి ఏడు లక్షల ఎనభై వేల నాలుగు వందల తొంబై రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>ఇంటి నెం. 2-24, అసెస్మెంట్ నెం. 637, సర్వే నెం. 362-1. ఇంటి నెం. 2-24, 2వ వార్డు, పెసరవాయి గ్రామ పంచాయతీ, గడివేముల మండలం, నంద్యాల జిల్లాలో ఉంది. బండి ఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లా పరిధిలోకి వస్తుంది. ఇంటి నెం. 2-24, అసెస్మెంట్ నెం. 637, సర్వే నెం. 362-1, విస్తీర్ణం 160 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 1440 చదరపు అడుగులు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 48 అడుగులు, ఉత్తర-దక్షిణం వైపు 30 అడుగులు. మొత్తం విస్తీర్ణం 160 చదరపు గజాలు. తూర్పు: రహదారి, పడమర: రామేశ్వర రెడ్డి ఇల్లు, ఉత్తరం: సి. కృష్ణుడు యొక్క మిగిలిన స్థలం, దక్షిణం: రామచంద్రుడు స్థలం. | | |
| (Loan A/C No.) 23660000169371<br>షేక్ సుఫియాన్, షేక్ సుఫియ | 27-Aug-24 Rs. 8,51,009/- 19-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం 363, ఇంటి నెం 5-77/1, 5వ వార్డు, బిలకలగూడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, బండి ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా, ఓర్వకల్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లాలో ఉంది. ఇంటి నెం 5-77/1, అసెస్మెంట్ నెం 1258, సర్వే నెం.363 పైకి విస్తీర్ణం 0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు లేదా 145.2 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం గ్రౌండ్ ఫ్లోర్ 500 చదరపు అడుగులు. కొలతలు తూర్పు-పడమర 48.5 అడుగులు, ఉత్తర-దక్షిణం 27 అడుగులు. విస్తీర్ణం 0.03 సెంట్లు లేదా 0.012 హెక్టార్లు లేదా 145.2 చదరపు గజాలు. తూర్పు: కరీం స్థలం, పడమర: జి మద్దిలేటి ఇల్లు, ఉత్తరం: షేక్ కైరున్బీ స్థలం, దక్షిణం: సిమెంట్ రోడ్డు. | | |
| (Loan A/C No.) 22660001028452<br>వడ్ల మహమ్మద్ హుస్సేన్, వడ్ల ఆరిఫూన్ బీ | 24-Sep-24 Rs. 6,30,150/- 13-సెప్టెంబర్-24 నాటికి ఆరు లక్షల ముప్పై వేల నూట యాభై రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం 767 ఇంటి నెం 4-96 అసెస్మెంట్ నెం 536 ఎస్ కొత్తల గ్రామం, హెచ్/ఓ గొరుకల్లు గ్రామ పంచాయతీ, పన్యం మండలం, నంద్యాల జిల్లా, పన్యం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లా. ఇంటి నెం 4-96 అసెస్మెంట్ నెం 536 సర్వే నెం 767 పరిధి, విస్తీర్ణం 73.33 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 500 చదరపు అడుగులు, తూర్పు పడమర వైపు 22 అడుగులు, ఉత్తర దక్షిణ వైపు 30 అడుగులు, మొత్తం విస్తీర్ణం 73.33 చదరపు గజాలు. తూర్పు: వడ్ల గఫార్ ఇల్లు, పడమర: షేక్ ఉస్మాన్ ఇల్లు, ఉత్తరం: రహదారి, దక్షిణం: వడ్ల బాషా ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660001088867<br>పల్లపు రాజశేఖర్, పల్లపు లక్ష్మీ దేవి | 04-Dec-24 Rs. 5,86,639/- 13-నవంబర్-24 నాటికి ఐదు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>1-32/5 నంబర్ గల ఆస్తి నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, నంద్యాల జిల్లా, వెల్గోడు మండలం, బోయరేవుల గ్రామ పరిధిలో ఈ క్రింది వివరాలతో ఉంది. సర్వే నెం. 379 విస్తీర్ణం 184.66 చదరపు గజాలు కొలతలు తూర్పు-పడమర 51 అడుగులు ఉత్తరం-దక్షిణం 32.5 అడుగులు. ఇంటి నెం. 1-32/5 కొలతలు తూర్పు-పడమర 24.5 అడుగులు ఉత్తరం-దక్షిణం 32.5 అడుగులు. తూర్పు: ఇరగధిండ్ల సుంకన్న ఇల్లు, పడమర: బిల్లా శ్రీహరి ఇల్లు, ఉత్తరం: విక్రయదారులు వదిలిన దారి, దక్షిణం: బిల్లా పెద్ద వెంకటేశ్వర్లు, బిల్లా నాగేశ్వరరావు మరియు బిల్లా వెంకటేశ్వర్లు ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660000575986<br>పల్లపు అంజమ్మ, పల్లపు చిన్న వెంకటరాముడు | 04-Dec-24 Rs. 9,25,005/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 371/1 ఇంటి నెం. 1/78 అసెస్మెంట్ నెం. 176 పెసరవాయి పంచాయతీ %డ% గ్రామం గడివేముల మండలం నంద్యాల జిల్లా బండిఆత్మకూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా సర్వే నెం. 371/1 పరిధిలో విస్తీర్ణం ఎకరం 0.03.581 సెంట్లు (లేదా) 173.33 చదరపు గజాలు నిర్మిత ప్రాంతం 800 చదరపు అడుగులు కొలతలు: తూర్పు-పడమర 60 అడుగులు. ఉత్తర-దక్షిణ వైపు 26 అడుగులు. మొత్తం విస్తీర్ణం ఎకరం 0.03.581 సెంట్లు (లేదా) 173.33 చదరపు గజాలు. తూర్పు: రోడ్డు, పడమర: కురువ బుషన్న ఖాళీ స్థలం, ఉత్తరం: రామకృష్ణుడు గుడిసె, దక్షిణం: తిరుపాల్ ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 23660001764873<br>పయింటి రామ తెలసమ్మ, పయింటి వినోద్ కుమార్ | 04-Dec-24 Rs. 7,98,446/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల తొంబై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం 155 ఇంటి నెం. 1-9(1) అసెస్మెంట్ నెం 45 గాలి చిన్నయ్య పాలె గ్రామ పంచాయతీ మరియు గ్రామం బండి ఆత్మకూరు మండలం నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా. సర్వే నెం 155 పరిధిలో విస్తీర్ణం 0.01.313 ఎకరాలు లేదా 63.55 చదరపు గజాలు నిర్మిత ప్రాంతం 360 చదరపు అడుగులు ఆర్‌సిసి 1 సంవత్సరం తూర్పు పడమర వైపు 26 అడుగులు ఉత్తర దక్షిణ వైపు 22 అడుగులు మొత్తం విస్తీర్ణం 0.01.313 ఎకరాలు లేదా 63.55 చదరపు గజాలు తూర్పు: అకుమల్ల చంద్ర మోహన్ యొక్క ఖాళీ స్థలం, పడమర: కార్యనిర్వాహకుల ఖాళీ స్థలం, ఉత్తరం: రహదారి, దక్షిణం: యద్దుల పుల్లన్న యొక్క ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 22660001214072<br>చింతకాలయ అరుణ, చంతకాయల వెంకటకృష్ణుడు | 24-Dec-24 Rs. 6,86,294/- 12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల ఎనభై ఆరువేల రెండు వందల తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 95-A1, ఇంటి నెం. 2-15, అసెస్మెంట్ నెం. 88, తిరుపాడు గ్రామ పంచాయతీ, 2వ వార్డు, గడివేముల మండలం, నంద్యాల జిల్లా, బనియాత్మకూర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉంది. ఇంటి నెం. 2-15, అసెస్మెంట్ నెం. 88, సర్వే నెం. 95-A1, విస్తీర్ణం 146.66 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 600 చదరపు అడుగులు. కొలతలు: తూర్పు-పడమర 60 అడుగులు, ఉత్తర-దక్షిణం 22 అడుగులు. మొత్తం విస్తీర్ణం 0-03.030 సెంట్లు లేదా 0-012 హెక్టార్లు లేదా 146.66 చదరపు గజాలు. తూర్పు: చింతకాయల మనమ్మ స్థలం, పడమర: రహదారి, ఉత్తరం: రహదారి, దక్షిణం: సంకటి పెద్ద హుస్సేన్ రెడ్డి స్థలం. | | |
| (Loan A/C No.) 24660000116560<br>దాసరి పెద్ద ఈదన్న, దాసరి లక్ష్మీ | 31-Dec-24 Rs. 8,25,746/- 12-డిసెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>ఇంటి నెం. 17-178/55/3 గల ఆస్తి నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, 17వ బ్లాక్, వెల్గోడు గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా పరిమితులలో ఈ క్రింది వివరాలతో ఉంది, సర్వే నెం. 382 విస్తీర్ణం 0.03.030 సెంట్లు (లేదా) 146.66 చదరపు గజాలు. కొలతలు: తూర్పు-పడమర: 24 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 55 అడుగులు. తూర్పు: దాసరి చిన్న ఎద్దన్న ఇల్లు, పడమర: ఎస్తేరమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రమణమ్మ ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660000963996<br>సుంకరి భారతి, సుంకరి శ్రీనివాసులు | 01-Feb-25 Rs. 8,00,443/- 16-జనవరి-25 నాటికి ఎనిమిది లక్షల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి సర్వే నెం. 778, ఇంటి నెం. 8-38, 8వ వార్డు అసెస్మెంట్ నెం. 923, బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీ గ్రామం, బండి ఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా, బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. ఇంటి నెం. 8-38, సర్వే నెం. 778 పరిధిలో ఉన్నది, విస్తీర్ణం 45.908 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం గ్రౌండ్ ఫ్లోర్ 514 చదరపు అడుగులు. తూర్పు నుండి పడమర వైపు కొలత 14.7 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వైపు 28.4 అడుగులు. తూర్పు: సుంకరి పుల్లయ్య ఇల్లు, పడమర: షేక్ దాదా ఖలందర్ ఇల్లు, ఉత్తరం: సుంకరి బాల రాముడు ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు. | | |
| (Loan A/C No.) 23660000602977 & 24660000266326<br>సుద్దుల బాలకృష్ణ, సుద్దుల సాయి లక్ష్మీ | 03-Feb-25 Rs. 11,91,288/- 16-జనవరి-25 నాటికి పదకొండు లక్షల తొంబై ఒక్కవ ఏల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 1080/2, ఇంటి నెం. 3-210-50-9, 3వ వార్డు, వెల్పనూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్గోడు మండలం, నంద్యాల జిల్లా, బండిఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లాలో ఉంది. ఇంటి నెం. 3-210-50-9, అసెస్మెంట్ నెం. 1225, సర్వే నెం. 1080/2 పైకి, విస్తీర్ణం 102.66 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం గ్రౌండ్ ఫ్లోర్ 600 చదరపు అడుగులు. తూర్పు-పడమర 52.8 అడుగులు, ఉత్తర-దక్షిణం 17.5 అడుగుల కొలతలతో కొత్త భవన నిర్మాణానికి రుణం. మొత్తం విస్తీర్ణం 102.66 చదరపు గజాలు. తూర్పు: 28 లింకుల వెడల్పు గల రహదారి, పడమర: 24 లింకుల వెడల్పు గల రహదారి, ఉత్తరం: కనుములు వెంకటమ్మ గారి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: సుద్దులు రామకృష్ణ మరియు తంగడెంచ ఉసేనయ్యల స్థలాలు. | | |
| (Loan A/C No.) 24660000116850<br>ఈగతని భాస్కర్ రావు, ఈగతని భారతి | 25-Feb-25 Rs. 8,25,676/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి సర్వే నెం. 179/2A1 ఇంటి నం.6-214-A, 6వ వార్డు, అసెస్మెంట్ నెం. 502, చిన్న దేవలాపురం గ్రామ పంచాయతీ & గ్రామం, నారాయణపురం గ్రామం బండియత్మకూర్ మండలం, నంద్యాల్ జిల్లా, బాండియాత్మకూర్ మండలం, నంద్యాత్మకూర్ సబ్-నందమ్రేషన్ జిల్లా. జిల్లా, నంద్యాల జిల్లా, సర్వే నెం.179/2A1 ద్వారా కవర్ చేయబడింది, విస్తీర్ణం 295.75 చ. గజాలు, బిల్ట్ అప్ ఏరియా 464 చ.అ. RCC వయస్సు 2 సంవత్సరాలు. కొలతలు : తూర్పు-పడమర వైపు 45.5 అడుగులు ఉత్తర దక్షిణం వైపు 58.5 అడుగులు. తూర్పు: ఎగతాని భాస్కర్ స్థలం, పశ్చిమం: జలగిరి మద్దిలేటి స్థలం, ఉత్తరం: బన్నేటి గంగాధర్ బేస్మెంట్, దక్షిణం: సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660000884166<br>దమరేకుల ప్రసాద్, దమరేకుల జయమ్మ | 28-Feb-25 Rs. 5,17,726/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఐదుల లక్షల పదిహేడు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 330, ఇంటి నెం. 3-58, నారాయణపురం గ్రామ పంచాయతీ, 3వ వార్డు, బండిఆత్మకూరు గ్రామం, బండిఆత్మకూరు మండలం, నంద్యాల జిల్లా, బండిఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లాలో ఉంది. ఇంటి నెం. 3-58, అసెస్మెంట్ నెం. 372, సర్వే నెం. 330, విస్తీర్ణం 74.11 చదరపు గజాలు, నిర్మిత విస్తీర్ణం 478 చదరపు అడుగులు. తూర్పు-పడమర 14.5 అడుగులు, ఉత్తర-దక్షిణం 46 అడుగులు. తూర్పు: దామరేకుల చెన్నమ్మ ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: దామరేకుల జయరాజు ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు. | | |
| (Loan A/C No.) 22630000003516<br>యక్కులూరి రమేష్, యక్కలూరి లావణ్య | 27-Mar-25 Rs. 9,87,921/- 26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>ఇంటి నెం. 2-56, అసెస్మెంట్ నెం. 463, సర్వే నెం. 391/A1, కొండజూటూరు పంచాయతీ మరియు గ్రామం, పన్యం మండలం, కర్నూలు జిల్లా, పన్యం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూల్ జిల్లాలో ఉన్న 121.5 చదరపు గజాల భూమి విస్తీర్ణం, ఈ క్రింది వివరాలతో ఉంది: విస్తీర్ణం 121.5 చదరపు గజాలు, సర్వే నెం. 391/A1, నిర్మాణ విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ 969 చదరపు అడుగులు, తూర్పు: గోరా యెల్ల సుబ్బయ్య గౌడ్, గోరా గోపాల్ గౌడ్ మరియు ఇతరుల ఇల్లు, పడమర: గోరా శకుంతల, గోరా లక్ష్మీ నారాయణ మరియు ఇతరుల ఇల్లు, ఉత్తరం: రహదారి, దక్షిణం: గోరా పెద్ద ఈశ్వరయ్య గౌడ్ యొక్క ఖాళీ స్థలం. | | |
| (Loan A/C No.) 22660001359638<br>నలలగట్ల బాల శౌరి, నల్లగట్ల బాగి లీసమ్మ | 27-Mar-25 Rs. 8,27,745/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల ఏడు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>స్థిరాస్తి యొక్క పూర్తి ఆస్తి వివరాలు: సర్వే నెం. 162-1 బి, ఇంటి నెం. 3-176, వార్డు నెం. 3, అసెస్మెంట్ నెం. 235, దుర్వేసి గ్రామ పంచాయతీ మరియు గ్రామం, గడివేముల మండలం, నంద్యాల జిల్లా, పన్యం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లా, ఇంటి నెం. 3-176, అసెస్మెంట్ నెం. 235, సర్వే నెం. 162-1 బి పరిధిలో ఉన్నది, విస్తీర్ణం: 79.33 చదరపు గజాలు. నిర్మిత ప్రాంతం 294 చదరపు అడుగులు. సరిహద్దులు:- తూర్పు-పడమర వైపు: 21 అడుగులు, ఉత్తర-దక్షిణ వైపు: 34 అడుగులు, మొత్తం విస్తీర్ణం: 79.33 చదరపు గజాలు. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: నల్లగట్ల బలరాజు ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: చిలకల చిన్న చెన్నప్ప ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660001479370<br>కడపటింటి దేవదాసు, కడపటింటి సౌభాగ్యమ్మ | 08-May-25 Rs. 6,43,343/- 08-మార్చి-25 నాటికి ఆరు లక్షల నలభై మూడువ వేల మూడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>పత్రం నెం. 2815/2023 ప్రకారం, 4-41 నంబర్ గల ఆస్తి నంద్యాల జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ మరియు బండి ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో, నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలం, పర్నపల్లి గ్రామం, 4వ వార్డు గ్రామ పరిధిలో ఈ క్రింది వివరాలతో ఉంది. సర్వే నెం. 63/1 పైకి విస్తీర్ణం 0.01.554 సెంట్లు లేదా 75.255 చదరపు గజాలు. కొలతలు తూర్పు-పడమర 15.8 అడుగులు ఉత్తరం-దక్షిణం 43 అడుగులు. తూర్పు: చాకలి రమణమ్మ ఇల్లు, పడమర: తమ్మడపల్లి పెద హుసేని ఖాళీ స్థలం, ఉత్తరం: దర్గయ్య ఇల్లు, దక్షిణం: రహదారి. | | |
| (Loan A/C No.) 23660000160727<br>గుడిటోటి అశోక్ కుమార్, గుడిటోటి పుల్లమ్మ | 28-Feb-25 Rs. 7,73,244/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఏడు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే | 16-Dec-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ**<br>సర్వే నెం. 1052 గల స్థిరాస్తి, ఇంటి నెం. 6/165, 6వ వార్డు, వెల్పనూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్గోడు మండలం, నంద్యాల జిల్లా, బండిఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. ఇంటి నెం. 6/165, అసెస్మెంట్ నెం. 1135, సర్వే నెం. 1052, విస్తీర్ణం 53.33 చదరపు గజాలు, నిర్మిత ప్రాంతం 450 చదరపు అడుగులు. తూర్పు నుండి పడమర 40 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం 12 అడుగులు. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: గుడితోటి జయపాల్ ఇల్లు, ఉత్తరం: గుడితోటి వెంకట నారాయణ ఇల్లు, దక్షిణం: గుడితోటి చంద్రయ్య ఇల్లు. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

**తేదీ : 20/12/2025**
**స్థలం : ఆంధ్రప్రదేశ్**

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# పవిత్ర బంధంలో 'అపవిత్ర చేష్టలు'!

భారతీయ సంస్కృతిలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఒప్పందం మాత్రమే కాదు, అది ఒక పవిత్రమైన బంధం, రెండు కుటుంబాల కలయికగా సమాజం గుర్తిస్తుంది. అయితే, ఆధునికత పేరుతో ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న 'వైఫ్ స్వాపింగ్' (భార్యల మార్పిడి) వంటి వికృత పోకడలు భారతీయ సామాజిక వ్యవస్థను, కుటుంబ విలువలని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కేవలం తాత్కాలిక శారీరక సుఖం కోసం, నైతిక విలువలను పూర్తిగా పక్కనపెట్టి భాగస్వాములను మార్చుకోవడం అనేది అత్యంత ప్రమాదకరమైన ధోరణి. ఇది దంపతుల మధ్య ఉండాల్సిన పరస్పర నమ్మకాన్ని, గౌరవాన్ని నాశనం చేయడమే కాకుండా, వివాహ బంధం పట్ల సమాజంలో ఉన్న పవిత్రతను తుడిచిపెట్టేస్తోంది. ఇలాంటి చర్యలు మానసిక వికృతికి దారితీసి, సమాజాన్ని నైతిక పతనం వైపు నెడుతున్నాయి.ప్రస్తుత కాలంలో ఈ సామాజిక మార్పులకు ప్రధాన కారణం మితిమీరిన భోగవాదం ,విచ్చలవిడితనం. పూర్వం మన పెద్దలు 'ఇంద్రియ నిగ్రహం' అనే సూత్రాన్ని పాటించేవారు, కానీ నేటి వినియోగ సంస్కృతిలో "ఏది అనిపిస్తే అది చేసేయాలి" అనే ధోరణి పెరిగిపోయింది. దీని ఫలితంగానే పెళ్లయిన వారు కూడా కొత్తదనం కోసమో, థ్రిల్ కోసమో భార్యల మార్పిడి వంటి వికృత క్రీడలకు పాల్పడుతున్నారు. ఇది కేవలం దంపతుల మధ్య సమస్య మాత్రమే కాదు, సమాజం యొక్క మానసిక రోగగ్రస్థతకు నిదర్శనం. మనిషి తన నైతిక బలాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి అనాగరిక పనులకు బానిసవుతాడు. ఇవి సమాజంలోని వివాహ వ్యవస్థ అనే పునాదిని బలహీనపరిచి, భవిష్యత్తులో పెళ్లి అనే మాటకు అర్థం లేకుండా చేసే ప్రమాదం ఉంది.మరోవైపు, ఇలాంటి ధోరణుల వల్ల సమాజంలో స్త్రీ గౌరవానికి తీరని భంగం కలుగుతోంది. వైఫ్ స్వాపింగ్ వంటి పనుల్లో స్త్రీని కేవలం ఒక వస్తువుగా లేదా వినియోగ వస్తువుగా పరిగణించడం జరుగుతోంది. ఇది స్త్రీ సాధికారతకు మరియు ఆమె ఆత్మగౌరవానికి విరుద్ధం. పురుషుడు తన అహాన్ని లేదా వికృత కోరికలను తీర్చుకోవడానికి భార్యను ఒక సాధనంగా వాడుకోవడం అనేది అత్యంత నీచమైన చర్య. ఇలాంటి ప్రవర్తన వల్ల ఇంట్లో ఉండే ఆడపిల్లలు, మహిళలు తీవ్రమైన మానసిక వేదనకు గురవుతారు. సమాజం ఇలాంటి విషయాలను "పర్సనల్ లైఫ్" అని వదిలేయకుండా, నైతికంగా ఖండించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, విలువల లేని సమాజం మృగప్రాయంగా మారుతుంది.దీనితో పాటు నేటి యువతలో పెరుగుతున్న విచ్చలవిడి డేటింగ్ సంస్కృతి మరియు వివాహం చేసుకోకుండా కలిసి ఉండే 'కో–లివింగ్' పద్ధతులు కూడా సామాజిక విచ్ఛిన్నానికి కారణమవుతున్నాయి. బాధ్యత లేని స్వేచ్ఛను కోరుకోవడం వల్ల మనుషుల మధ్య భావోద్వేగ అనుబంధం కంటే భౌతిక అవసరాలకే ప్రాధాన్యత పెరిగిపోతోంది. దీనివల్ల బంధాల్లో నిలకడ లేకపోవడం, తరచూ విడిపోవడం వంటి సంఘటనలు యువతను తీవ్రమైన మానసిక అశాంతికి, ఒంటరితనానికి మరియు కుంగుబాటుకు గురిచేస్తున్నాయి. సుస్థిరమైన కుటుంబం ఇచ్చే మానసిక భరోసా లేకపోవడం వల్ల వ్యక్తిగత జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి.ఈ అనారోగ్యకరమైన అలవాట్లు కుటుంబ వ్యవస్థపై, ముఖ్యంగా పిల్లల భవిష్యత్తుపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. తల్లిదండ్రుల మధ్య నైతికత లేకపోవడం మరియు బంధాల్లో అపనమ్మకం ఉండటం వల్ల పిల్లలు అభద్రతా భావానికి గురై, సమాజంపై తప్పుడు అవగాహన పెంచుకుంటున్నారు. ఇది వారి ప్రవర్తనను మార్చడమే కాకుండా, భవిష్యత్తులో వారు ఏర్పరుచుకునే బంధాల పట్ల కూడా విరక్తిని కలిగిస్తోంది. ఆధునికత అంటే సంస్కృతిని విస్మరించడం కాదుబీ మన మూలాలను కాపాడుకుంటూ అభివృద్ధి చెందడమే నిజమైన పురోగతి. వైఫ్ స్వాపింగ్, విచ్చలవిడి డేటింగ్ వంటివి కేవలం క్షణికానందాన్ని మాత్రమే ఇస్తాయి, కానీ జీవితాంతం ఉండే గౌరవాన్ని మరియు ప్రశాంతతను దూరం చేస్తాయి.

ఆధునిక జీవనశైలిలో చోటు చేసుకుంటున్న ఈ మార్పులు శారీరక ఆరోగ్యానికే కాకుండా, సామాజిక ఆరోగ్యానికి కూడా పెను సవాలుగా మారుతున్నాయి. వైఫ్ స్వాపింగ్ వంటి ధోరణులు కేవలం నైతిక తప్పిదాలే కావు, అవి అనేక రకాల లైంగిక వ్యాధులు వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణమవుతున్నాయి. సుస్థిరమైన ఏకపత్నీ వ్రతం లేదా నమ్మకమైన దాంపత్య బంధం ఉన్న చోట ఆరోగ్యం, ప్రశాంతత ఉంటాయి. కానీ, ఇలా బహుళ భాగస్వాములతో సంబంధాలు పెట్టుకోవడం వల్ల శారీరక సమస్యలతో పాటు తీవ్రమైన అపరాధ భావం మరియు అనుమానాలు మొదలై, చివరికి ఆ బంధాలు హింసాత్మకంగా లేదా ఆత్మహత్యల వంటి విషాదాలకు దారితీస్తున్నాయి.మరోవైపు, పాశ్చాత్య దేశాల నుండి మనం అరువు తెచ్చుకుంటున్న ఈ సంస్కృతి వల్ల మన సమాజంలోని 'మర్యాద' అనే పునాది కదులుతోంది. భారతీయ కుటుంబాల్లో పెద్దలకు ఉండే గౌరవం, పిల్లలకు అందే సంస్కారం ఇవన్నీ దంపతుల మధ్య ఉండే దృఢమైన బంధంపైనే ఆధారపడి ఉంటాయి. ఎప్పుడైతే తల్లిదండ్రులు తమ వ్యక్తిగత విలాసాల కోసం వివాహేతర పద్ధతులను ఎంచుకుంటారో, అప్పుడు ఆ ఇంట్లో పెరిగే పిల్లలు నైతిక దిక్సూచిని కోల్పోతారు. దీనివల్ల భావి తరాలు బంధాల పట్ల బాధ్యత లేకుండా పెరిగే ప్రమాదం ఉంది. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు, ఒక దేశం యొక్క సామాజిక నిర్మితికి సంబంధించిన సమస్య.సాంకేతికత మరియు సోషల్ మీడియా పెరిగిన తర్వాత ఇటువంటి అనారోగ్యకరమైన అలవాట్లు మరింత సులభంగా వ్యాప్తి చెందుతున్నాయి. డేటింగ్ యాప్‌లు మరియు ఆన్‌లైన్ గ్రూపులు ఇటువంటి వికృత చర్యలకు వేదికలుగా మారుతున్నాయి. స్వేచ్ఛ అంటే నియమాలు లేని జీవితం కాదు, మన సంస్కృతిని మరియు ఇతరుల భావోద్వేగాలను గౌరవిస్తూ జీవించడం. మనం ఇప్పుడు జాగ్రత్త పడకపోతే, రేపటి తరం ఒక విచ్ఛిన్నమైన సమాజంలో బతకాల్సి వస్తుంది. కాబట్టి, కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం, నైతిక విలువలను గౌరవించడం మరియు అనారోగ్యకరమైన పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత.

ఈ అనారోగ్యకరమైన ధోరణులు సమాజంలో నేర ప్రవృత్తి పెరగడానికి కూడా పరోక్షంగా కారణమవుతున్నాయి. వైఫ్ స్వాపింగ్ లేదా రహస్య డేటింగ్ వంటి వ్యవహారాలు తరచుగా బ్లాక్‌మెయిలింగ్‌కు, సైబర్ నేరాలకు మరియు బలవంతపు వసూళ్లకు దారితీస్తున్నాయి. పవిత్రమైన గృహాన్ని ఒక విలాస కేంద్రంగా మార్చడం వల్ల, ఆ ఇంట్లో ఉండాల్సిన ప్రశాంతత మాయమై ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. భాగస్వాముల మధ్య ఏర్పడే అసూయ, ద్వేషం చివరకు గృహహింసకు లేదా దారుణమైన హత్యలకు దారితీస్తున్న సంఘటనలను మనం వార్తల్లో చూస్తూనే ఉన్నాం. వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో నైతిక సరిహద్దులు దాటడం వల్ల కలిగే నష్టం కేవలం ఆ వ్యక్తికే పరిమితం కాకుండా, మొత్తం వంశ గౌరవాన్ని మంటగలుపుతోంది.భారతీయ సమాజంలో 'ధర్మం' అనేది కుటుంబం నుండే ప్రారంభమవుతుంది. భార్యాభర్తల మధ్య ఉండే అంకితభావం సమాజానికి ఒక క్రమశిక్షణను నేర్పిస్తుంది. కానీ నేడు వెలుగులోకి వస్తున్న ఈ ఆధునిక పోకడలు మనిషిని కేవలం ఒక యంత్రంలా లేదా జంతువులా మార్చేస్తున్నాయి, అక్కడ భావాలకు తావుండదు, కేవలం భౌతిక అవసరాలే పరమావధిగా మారుతున్నాయి. దీనివల్ల మనుషుల మధ్య ఉండాల్సిన "విశ్వాసం" అనే పదం కనుమరుగవుతోంది. ఒకరినొకరు నమ్మలేని స్థితిలో సమాజం విచ్ఛిన్నమైపోతోంది. సంస్కృతి అంటే వెనకబడి ఉండటం కాదు, విలువలని రక్షించుకుంటూ ముందుకు సాగడం. విదేశీయులు సైతం నేడు మన కుటుంబ వ్యవస్థను చూసి ఆదర్శంగా తీసుకుంటుంటే, మనం మాత్రం వారి విడిచిపెట్టిన వికృత అలవాట్లను అనుసరించడం విచారకరం.

సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే కుటుంబం పటిష్టంగా ఉండాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని పెద్దలు యువతకు సరైన మార్గదర్శకత్వం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఆధునికతను ఆహ్వానించండి, కానీ అది మన మూలాలను నరికేసేదిగా ఉండకూడదు. పవిత్రమైన బంధాలను గౌరవించడం, భాగస్వామి పట్ల నమ్మకంగా ఉండటం మరియు పిల్లలకు ఉత్తమమైన ఆదర్శాలను అందించడం ద్వారానే మనం ఒక ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలము. వ్యక్తిగత క్రమశిక్షణే రేపటి సమాజానికి రక్షణ కవచం.భారతదేశం వంటి దేశంలో కుటుంబమే అతిపెద్ద బలం. మన ఆర్థిక వ్యవస్థ, సామాజిక భద్రత అంతా కుటుంబం అనే మూలస్తంభం పైనే ఆధారపడి ఉన్నాయి. పాశ్చాత్య దేశాల్లో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడం వల్ల అక్కడ మానసిక వ్యాధులు, నేరాలు, ఒంటరితనం ఎక్కువగా ఉన్నాయి. మనం కూడా ఆ దిశగా వెళ్లకుండా ఉండాలంటే, మన సంప్రదాయాల్లోని మంచితనాన్ని కాపాడుకోవాలి. వివాహం అనేది కేవలం ఒక చట్టపరమైన ఒప్పందం కాదు, అది ఒక పవిత్రమైన బాధ్యత. ఆ బాధ్యతను విస్మరించి చేసే ఏ పనైనా చివరకు వినాశనానికే దారితీస్తుంది. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, తమ సంస్కారాన్ని రక్షించుకోవడమే నేటి తక్షణ కర్తవ్యం.




# పిపిపి ... తస్మాత్ జాగ్రత్త!

- సవాళ్లను అధిగమిస్తూ రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కిస్తున్న సిఎం చంద్రబాబు
- సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి దిశగా పరుగులు
- ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడులతో కళకళ లాడుతున్న ఏపీ
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగుగా పాలసీల రూపకల్పన
- పబ్లిక్ ప్రయివేటు పార్టనర్షిప్ ప్రజలెంతవరకు ఆమోదిస్తారన్నదే ప్రశ్న


-సూర్య సెంట్రల్ డెస్క్
హైదరాబాద్


ధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో 2024 జూన్ ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. గతంలో ఉన్న సవాళ్లను అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్ళీ పట్టాలెక్కించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారిస్తూ ఉన్నారు. అభివృద్ధి –సంక్షేమం మధ్య సమతుల్యత పాటిస్తూ, విద్య, మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామికాభివృద్ధి రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.ఇన్ని చేస్తూ ఉన్న 'పిపిపి' మాత్రం ప్రజా వ్యతిరేకతను పెంచుకుంటూ ఉంది. ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక పథకాలు,పెట్టుబడులు,మౌలిక సదుపాయాలు వంటివి ఎన్నో తీసుకువచ్చింది. అన్నిటి పట్ల ప్రజలు సానుకూలంగానే ఉన్నారు. ఆ మార్పుల క్రమాన్ని సమగ్రంగా గమనిస్తే,ఈ 'పిపిపి' పట్ల ప్రభుత్వం ప్రజలకు ఆమోద పద్ధతిలో వ్యవహరించాల్సిన ఆవశ్యకత స్పష్టమవుతుంది.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు:**

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విద్యను కేవలం డిగ్రీలకే పరిమితం చేయకుండా, 'నైపుణ్యాభివృద్ధి' కి పెద్దపీట వేస్తోంది.

మెగా డీఎస్సీ : అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంతకం చేసి, విద్యా వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీ చేసే దిశగా అడుగులు వేశారు. తల్లికి వందనం: విద్యార్థుల తల్లులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ప్రతి విద్యార్థికి ఏటా ₹15,000 అందించేలా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. కలలకు రెక్కలు: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు కేవలం 25 పైసల వడ్డీతో విద్యా రుణాలు అందించి, పేద విద్యార్థుల కలలకు ప్రభుత్వం ప్రాణం పోస్తోంది.

మస్తాబు కార్యక్రమం: పాఠశాలల్లో విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించడానికి ప్రైవేట్ విద్యా సంస్థల్లో సైతం ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

**పెట్టుబడుల వెల్లువ: యువత ఆశలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఐటీ దిగ్గజాలైన టిసి ఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) మరియు కాగ్నిజెంట్) వంటి సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రభుత్వం అనుసరించిన వ్యూహం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

సాధారణంగా ప్రభుత్వ భూముల కేటాయింపులపై అనేక వివాదాలు తలెత్తుతుంటాయి. కానీ, విశాఖపట్నంలో టిసి ఎస్ మరియు కాగ్నిజెంట్ సంస్థలకు ఎకరాకు కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకే భూమిని కేటాయించడం విశేషం.ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. విశాఖపట్నంలో టిసి ఎస్ సుమారు ₹1,370 కోట్ల పెట్టుబడితో 12,000 మందికి, అలాగే కాగ్నిజెంట్ ₹1,582 కోట్ల పెట్టుబడితో 8,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. వీటితో పాటు అక్సెంచర్ సంస్థ కూడా సుమారు 12,000 ఉద్యోగాల లక్ష్యంతో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. కేవలం ఐటీ రంగమే కాకుండా, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం అమరావతి మరియు విశాఖ ప్రాంతాల్లో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్ భారీ పెట్టుబడులతో వేలాది మందికి సాంకేతిక ఉపాధిని అందించనుంది. అలాగే గూగుల్ డేటా సిటీ ద్వారా నైపుణ్యాభివృద్ధి మరియు ఐటీ ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం అవుతోంది.

ఈ పరిణామాలన్నీ గమనిస్తే, యువతలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్న ఏపీ యువత, ఇప్పుడు సొంత రాష్ట్రంలోనే కొలువు సాధించవచ్చనే ధీమాతో ఉన్నారు. భూమిని కేవలం ప్రభుత్వ ఆస్తిగా చూడకుండా, దానిని ఒక "ఉపాధి కల్పన వేదిక"గా మార్చడం ద్వారా ప్రభుత్వం యువతలో గట్టి నమ్మకాన్ని కలిగించింది. రాజకీయ విమర్శలు ఉన్నప్పటికీ, తమకు ఉద్యోగం వస్తుందనే ఆశతో యువత ఈ పారిశ్రామికీకరణను సంపూర్ణంగా సమర్థిస్తున్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టడానికి ఒక బలమైన పునాదిగా కనిపిస్తోంది.

2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచ స్థాయిలో పునరుద్ధరించడమే లక్ష్యంగా విదేశీ పర్యటనలు మరియు అంతర్జాతీయ చర్చలకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' ప్రతినిధులతో మరియు వివిధ దేశాల దౌత్యవేత్తలతో ఆయన జరిపిన సంప్రదింపులు రాష్ట్రానికి మళ్ళీ పెట్టుబడుల ప్రవాహం పెరిగేలా చేశాయి. ఈ పర్యటనల ప్రధాన ఉద్దేశ్యం గత ఐదేళ్లలో దెబ్బతిన్న రాష్ట్ర విశ్వసనీయతను మళ్ళీ నిర్మించడం మరియు అమరావతిని గ్లోబల్ సిటీగా మార్చడానికి అవసరమైన అత్యాధునిక సాంకేతికతను, నిధులను రాబట్టడం. సింగపూర్ మరియు ఇతర పారిశ్రామిక దేశాల ప్రతినిధులతో ఆయన జరిపిన భేటీల ఫలితంగానే నేడు ఐటీ, గ్రీన్ ఎనర్జీ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లో వేల కోట్ల రూపాయల ఒప్పందాలు వాస్తవ రూపం దాల్చుతున్నాయి.

**సంక్షేమ పథకాల అమలు :**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీలను అమలు చేస్తూ, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూస్తున్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్: సామాజిక పింఛన్లను ₹3,000 నుండి ₹4,000 కు పెంచి, దివ్యాంగులకు ₹6,000 వరకు అందిస్తూ అండగా నిలుస్తున్నారు.

దీపం–2: ఆడబిడ్డలకు భరోసాగా ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.

అన్నదాత సుఖీభవ: రైతులకు ఏటా ₹20,000 ఆర్థిక సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి ఆర్థిక వెసులుబాటు కలిగించారు.

**మౌలిక సదుపాయాలు – అమరావతి పునరుద్ధరణ:**

గడిచిన ఐదేళ్లలో అనిశ్చితికి లోనై, పనులు నిలిచిపోయిన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. బాధ్యతలు చేపట్టిన వెంటనే, జంగిల్ క్లియరెన్స్ పనుల నుండి ప్రారంభించి, నిలిచిపోయిన భవన నిర్మాణాలను పూర్తి చేసే వరకు ప్రతి అడుగును ఎంతో ప్రణాళికాబద్ధంగా వేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో మళ్ళీ యంత్రాల చప్పుడు వినిపిస్తుండటం రైతుల్లో మరియు సామాన్య ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం నుండి ₹15,000 కోట్ల భారీ నిధులను రాబట్టడం చంద్రబాబు గారి దౌత్య విజయం అని చెప్పవచ్చు. ప్రపంచ బ్యాంక్ మరియు ఆసియా అభివృద్ధి బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుండి ఆర్థిక చేయూత లభించేలా చేయడంలో ఆయన అపార అనుభవం తోడ్పడింది. ఈ నిధులతో అమరావతిలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలైన ఎనిమిది వరుసల రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మరియు అత్యాధునిక విద్యుత్ సరఫరా కేంద్రాలను నిర్మిస్తున్నారు. అమరావతిని ఒక 'బ్లూ అండ్ గ్రీన్' సిటీగా, అంటే కాలుష్య రహిత మరియు నీటి వనరులతో కూడిన ప్రకృతి సిద్ధమైన నగరంగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు.

రాజధానితో పాటు రాష్ట్రానికే కీలకమైన పోలవరం ప్రాజెక్టు పనుల్లో కూడా ప్రభుత్వం వేగం పెంచింది. గతంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని సరిచేస్తూనే, ఎగువ మరియు దిగువ కాఫర్ డ్యామ్ పనులను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు మరియు ఏజెన్సీలను సమన్వయం చేస్తున్నారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్రానికి భారీగా ఆదాయం రావడమే కాకుండా, పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాలకు నీటి భరోసా లభిస్తుంది. ఈ రెండు ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మళ్ళీ గాడిలో పెట్టే ఇంజన్లలా పనిచేస్తాయని ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తోంది.

**పారదర్శక పాలన – వాట్సాప్ గవర్నెన్స్:**

పాలనలో సాంకేతికతను జోడించి సామాన్యుడికి మరియు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారు. ఇందులో భాగంగానే "వాట్సాప్ గవర్నెన్స్" అనే వినూత్న పద్ధతిని ప్రవేశపెట్టారు. గతంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు కేవలం ఒక వాట్సాప్ సందేశం ద్వారా తమ ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకెళ్లే సౌకర్యాన్ని కల్పించారు. ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, అవినీతికి తావులేకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా జరిగేలా చేస్తోంది.

"మన మిత్ర" యాప్ వంటి సాంకేతిక వేదికల ద్వారా ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉంటోంది. పింఛన్ల పంపిణీ నుండి రేషన్ కార్డుల సమస్యల వరకు, ప్రతి అంశాన్ని డిజిటల్ పద్ధతిలో పర్యవేక్షిస్తున్నారు. ప్రజలు పంపే ఫిర్యాదులకు ఒక నిర్దిష్ట సమయం కేటాయించి, ఆ సమయంలోగా సమస్య పరిష్కారం కాకపోతే పై అధికారులకు ఆటోమేటిక్‌గా సమాచారం వెళ్లేలా వ్యవస్థను రూపొందించారు. దీనివల్ల అధికారుల్లో జవాబుదారీతనం పెరగడమే కాకుండా, సామాన్య ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం రెట్టింపు అవుతోంది.

పరిపాలనను మరింత పటిష్టం చేయడానికి కలెక్టర్ల కాన్ఫరెన్స్ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ డేటాపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికారులకు తగిన దిశానిర్దేశం చేస్తున్నారు. సాంకేతికతను కేవలం ప్రచారానికి వాడుకోకుండా, ప్రతి పేదవాడికి ప్రభుత్వ సేవలు గౌరవప్రదంగా అందేలా చూడటమే చంద్రబాబు గారి "డిజిటల్ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం. పారదర్శకమైన ఈ పాలన వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వంపై గట్టి భరోసా లభిస్తోంది.

**'పిపిపి'...... ప్రజాభిష్టాన్ని విస్మరిస్తోందా?**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో ప్రవేశపెట్టాలని భావిస్తున్న పిపిపి (పబ్లిక్ –ప్రైవేట్ పార్టనర్ షిప్ ) విధానంపై ప్రజల్లో ఆందోళన మొదలైంది.ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ భాగస్వామ్యానికి అప్పగించడం వల్ల సామాన్యులకు వైద్యం ఖరీదవుతుందనే భయం నెలకొంది.చంద్రబాబు కూడా పవన్‌కళ్యాణ్ (జనసేన) మరియు బీజేపీ మద్దతు ఉంది. అయితే, ప్రజల్లో నిరసనలు తీవ్రమైతే ఈ కూటమి ప్రభుత్వం ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది.రాజకీయాల్లో పాలకులకు, ప్రతిపక్షాలకు మధ్య పోరాటాలు సహజం. ఈ పోరాటాలు సామాన్య ప్రజల ప్రయోజనాలను దెబ్బతీయకూడదు. ప్రజల నిత్యావసరాలు లేదా ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే, వారు తిరుగుబాటు చేస్తారని, అది ప్రభుత్వం కూలిపోవడానికి దారితీస్తుందని చరిత్ర చెబుతోంది.

**ప్రధాని మోదీ స్ఫూర్తి:**

భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక శక్తివంతమైన నాయకుడైనప్పటికీ, ప్రజా నిరసనలు మిన్నంటినప్పుడు ఆయన వెనక్కి తగ్గి ప్రజాస్వామ్య విలువలను కాపాడారు. దీనికి కొన్ని ప్రధాన ఉదాహరణలు:

**వ్యవసాయ చట్టాలు** : రైతులు సుదీర్ఘకాలం నిరసనలు చేయడంతో, మోదీ గారు స్వయంగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి ఆ చట్టాలను ఉపసంహరించుకున్నారు.

లాటరల్ ఎంట్రీ: ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాల్లో ప్రైవేట్ వ్యక్తుల నియామకంపై విమర్శలు రావడంతో ఆ విధానాన్ని నిలిపివేశారు.

భూ సేకరణ సవరణలు : రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో దీనిపై కూడా ఆయన పునరాలోచించారు.

వక్ఫ్ చట్టం సవరణలు: ప్రజల నుండి మరియు భాగస్వామ్య పక్షాల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి పంపారు.

ఈ విధంగా ప్రజాభీష్టాన్ని మన్నించి నిర్ణయాలు తీసుకోవడం పాలకుడికి ఉండాల్సిన గొప్ప లక్షణం.ఇలా వ్యవవహరించడం వెనక్కి తగ్గడం కాదు,స్వయంగా ప్రజాభిష్టాన్ని గౌరవించడం,తద్వారా ప్రజల మనస్సులలో స్థానాన్ని బలపరచుకోవడం.

చంద్రబాబు తర్వాత లోకేష్ ఆ వారసత్వాన్ని అందిపుచ్చుకోవాల్సి ఉంది. లోకేష్ కి రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉండాలంటే, ప్రస్తుత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఇబ్బంది కలిగించేవిగా ఉండకూడదు. ప్రజల్లో వ్యతిరేకత పెరిగితే, అది భవిష్యత్తు నాయకత్వంపై కూడా ప్రభావం చూపుతుంది.చంద్రబాబు లోకేష్ రాజకీయ భవిష్యత్తుని కీలకంగా మలచాల్సిన ఈ దశలో తానే స్వయంగా 'పిపిపి' లాంటి ప్రజాగ్రహానికి గురయ్యే చర్యలు తీసుకుంటే, లోకేష్ భవిష్యత్తుతో ఆడుకున్నట్టే అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో పబ్లిక్–ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి)విధానాన్ని ప్రవేశపెట్టడంపై ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ మరియు పేద వర్గాల ప్రజలు ఈ నిర్ణయం తమ ప్రాణాల మీదకు వస్తుందని ఆందోళన చెందుతున్నారు. దీనివల్ల ప్రజలపై పడే ప్రధాన ప్రభావాలు ఇవే:

వైద్యం ఖరీదయ్యే ప్రమాదం: ప్రభుత్వ ఆసుపత్రులు పేదవాడికి ఏకైక ఆధారం. పీపీపీ విధానం కింద ప్రైవేట్ సంస్థలు నిర్వహణ బాధ్యతలు చేపడితే, లాభాపేక్ష ప్రధానంగా మారుతుంది. దీనివల్ల ఇప్పటివరకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకే అందిన శస్త్రచికిత్సలు, పరీక్షల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇది సామాన్యుడి జేబుపై మోయలేని భారంగా మారుతుంది.

మందుల పంపిణీలో ఇబ్బందులు: ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే ఉచిత మందులు పేద రోగులకు పెద్ద ఊరట. ప్రైవేట్ భాగస్వామ్యం వస్తే, నాణ్యమైన మందుల పేరుతో బ్రాండెడ్ మందులను ప్రోత్సహించడం లేదా ఉచిత కోటాను తగ్గించడం వంటివి జరగవచ్చని ప్రజలు భయపడుతున్నారు. మందుల కోసం మళ్ళీ ప్రైవేట్ మెడికల్ షాపులపై ఆధారపడాల్సి వస్తుందనేది వారి ప్రధాన ఆందోళన.

పేదలకు అందని ద్రాక్షగా అత్యాధునిక చికిత్సలు: డయాగ్నోస్టిక్ సెంటర్లు (స్కానింగ్, ఎక్స్‌రే, బ్లడ్ టెస్టులు) ప్రైవేట్ పరమైతే, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఉన్నప్పటికీ, అదనపు సేవల పేరుతో రోగుల నుండి వసూళు పెరిగే ప్రమాదం ఉంది. గతంలో అనేక రాష్ట్రాల్లో పీపీపీ మోడల్ విఫలమైన ఉదాహరణలను ప్రజలు గుర్తుచేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే వినిపిస్తున్న ఈ నిరసనల స్వరం ప్రభుత్వం గమనించాలి. ఏ పాలసీ అయినా సరే సామాన్యుడికి భారంగా మారినప్పుడు అది తిరుగుబాటుకు దారితీస్తుంది. ప్రధాని మోదీ వ్యవసాయ చట్టాల విషయంలో ప్రజల ఆవేదనను గుర్తించి వెనక్కి తగ్గినట్లే, చంద్రబాబు నాయుడు కూడా పీపీపీ విధానంపై వస్తున్న వ్యతిరేకతను క్షుణ్ణంగా పరిశీలించాలి.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు గారు ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ ఆ ప్రణాళికలు ప్రజల ఆమోదంతోనే సాధ్యమవుతాయి. ఐటీ ఉద్యోగాలతో యువతను ఆకర్షించడం ఎంత ముఖ్యమో, పీపీపీ వంటి విధానాలతో సామాన్యులను దూరం చేసుకోకుండా ఉండటం కూడా అంతే ముఖ్యం. లోకేష్ రాజకీయ ప్రస్థానం నిరాటంకంగా సాగాలంటే, ప్రభుత్వం ప్రజల నాడిని పట్టుకుని ప్రయాణించాలి.ప్రజల మనసు గెలిచిన నాయకుడే చరిత్రలో నిలిచిపోతాడు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు.. అది ప్రతి పేదవాడికి అందే నాణ్యమైన చదువు, ఉచిత వైద్యం మరియు గౌరవప్రదమైన బతుకు కూడా.

ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పాలకులకు ఎలాంటి గతి పడుతుందో ఆంధ్రప్రదేశ్ గత రెండు ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. 2019లో అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం సంక్షేమంపై దృష్టి పెట్టిన వైఎస్సార్‌సీపీకి 151 స్థానాలు దక్కగా, అభివృద్ధిపైనే భారమంతా వేసిన టీడీపీ కేవలం 23 స్థానాలకే పరిమితమైంది. అయితే, 2024 వచ్చేసరికి సీన్ రివర్స్ అయ్యింది. అభివృద్ధిని విస్మరించి, రాజధాని విషయంలో అనిశ్చితిని సృష్టించి, ప్రజల నాడిని పట్టించుకోని వైఎస్సార్‌సీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమై ఘోర పరాజయాన్ని చవిచూసింది, అదే సమయంలో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి 164 స్థానాలతో ప్రభంజనం సృష్టించింది. ఈ పరిణామాలు పాలకులకు ఒక గట్టి హెచ్చరికుముఖ్యంగా ఇప్పుడు పీపీపీ విధానంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న తరుణంలో, ప్రభుత్వం ప్రజల నిరసనలను బేఖాతరు చేస్తే గత ప్రభుత్వం ఎదుర్కొన్న ఫలితమే పునరావృతమయ్యే ప్రమాదం ఉంది.

లోకేష్ కి సుస్థిరమైన రాజకీయ భవిష్యత్తును అందించాలన్నా, కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో నమ్మకం కలగాలన్నా, ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న వైద్యం విషయంలో వివాదాస్పద నిర్ణయాలను పునఃసమీక్షించుకోవాలి. పవన్ కళ్యాణ్ వంటి మిత్రపక్షాల అండ ఉన్నప్పటికీ, ప్రజల మద్దతు లేని ఏ సంస్కరణ అయినా పాలకుడికి ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. కాబట్టి, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, పేదవాడికి ఉచిత వైద్యం అందేలా భరోసా ఇవ్వాలి. లేనిపక్షంలో, ఈ చిన్న నిరసనలు పెద్ద ఉద్యమంగా మారి ప్రభుత్వ మనుగడకే సవాలుగా మారవచ్చు.తస్మాత్ జాగ్రత్త!

# ప్రభుత్వాలు రైతులకు చేసింది గోరంత,చేయాల్సింది కొండంత!

ఇప్పటివరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కొద్దో గొప్పో ప్రాముఖ్యత ఇచ్చే పనిలో భాగంగా పీఎం కిసాన్ నిధి,రైతు భరోసా,కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం,రైతు పండించే పంటలకు అతి కొద్ది శాతం మాత్రమే ఇచ్చే సబ్సిడీ విత్తనాలు,ట్రాక్టర్,వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి వంటి వాటిపై అరకొరగా మాత్రమే రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. దేశ వ్యాప్తంగా 60 % శాతానికి పైగా ప్రజానీకం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ కనబరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. దేశవ్యాప్తంగా వున్న రైతులలో ఎక్కువ భాగం చిన్న,సన్నకారు రైతులు వున్న నేపథ్యంలో వారికున్న అరకొర ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించడంతో పాటు ఏదేని కుటుంబాన్ని పోషించే రైతు అనుకోని పరిస్థితుల్లో ఏదేని ప్రమాదం వల్లనో లేక అన్యాహమైన రీతిలో ఆ రైతుకు మరణం సంభవించినప్పుడో ఆ రైతు తరపున ఆ కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు లభించేలా ఆ రైతు తరపున లైఫ్ ఇన్సూరెన్సు సౌకర్యం మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడితే వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించిన వారవుతారు.అదేవిధంగా ఒక చిన్న,పెద్ద కుటుంబాన్ని పోషించే రైతు దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలు రైతుకు వచ్చిన జబ్బును నయం చేసేందుకు తగినంత ఆర్థిక వనరులు వారి దగ్గర లేకపోవొచ్చు అలాంటి సందర్భాలలో హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం. ఈ స్కీమ్ సైతం అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది.ఇంకా చెప్పుకుంటూ పోతే రాత్రనక,పగలనక, వాననక, ఎండనక ఆరుగాలాలు శ్రమించి పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా ఈ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి సల్పాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అదేవిధంగా రైతు సోదరులు పంటలు విత్తే విషయంలో వారు తీసుకునే విత్తనాలపై సబ్సిడీ సౌకర్యం,అలాగే పంట వేసిన తరువాత వాటిని కాపాడే నిమిత్తమై వాడే బయో ఫర్టిలైజర్,బయో ఫెస్టిసైడ్స్ మందులపై సబ్సిడీ సౌకర్యాన్ని ప్రవేశపెడితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. ఇలాంటి సౌకర్యాలు అన్ని ప్రతి రైతు పొందేలా వారికి ఒక ప్రత్యేక కార్డును అందజేస్తే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఒక్క రైతు వీటి వల్ల లబ్ది పొందగలడు.అన్నింటికి మించి ఇప్పటి కాలంలో వ్యవసాయరంగం అనేది మోయలేని భారం వంటిది అని ప్రతి ఒక్కరూ భావిస్తూ అయా రంగం వైపు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్న నేపథ్యంలో,ప్రస్తుత యువతరం సైతం ఈ రంగంపై ఆనాశక్తి కనబరుస్తున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒకటికి,రెండు సార్లు అలోచించి ఎలాంటి స్ఫూర్తిదాయకమైన సంస్కరణలు వ్యవసాయరంగంలో చేపడితే యువత వ్యవసాయరంగంపై మెగ్గు చూపుతారో,అయా వ్యవసాయ నిపుణులతో చర్చించి మరీ కసరత్తు చేయాల్సిన తక్షణ కర్తవ్యం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఎంతైనా వుంది. ఏదిఏమైన అనాదిగా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలలో ఒక భాగంగా వుంటూ రావడమే కాదు ఒక వెలుగు వెలిగిన వ్యవసాయరంగం అనేక కారణాల రీత్యా,ఒక విధంగా కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న తరహాలో ప్రస్తుతం తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయ రంగం తిరిగి పూర్వపు వైభవం దిశగా పయనించేలా,అది ప్రస్తుత,రాబోయే తరం యువతకు మంచి లాభదాయకమైన వృత్తిగా మారేలా చేయాల్సిన గురుతర బాధ్యత మాత్రం ముమ్మాటికీ మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల పెద్దలదే అనడంలో ఇసుమంతైనను సందేహం లేదు.ఏమైనా యావత్ దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతలు తమ వ్యవసాయ రంగంలో ఎలాంటి ఇబ్బందులు, ఒడిదుడుగులు,ఆటుపోట్లు,ప్రతికూల,దయనీయ పరిస్థితులు ఎదుర్కొనకుండా పచ్చగా,సుబిక్ష్యంగా ఉంటేనే మన దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయేది అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే ఇప్పటికి దేశావ్యాప్తంగా కూడా మెజారిటీ ప్రజలు ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయరంగం మీదే కాబట్టి మన దేశ పాలకులు ఎక్కువగా వ్యవసాయరంగం మీద మరింతగా ఫోకస్ చేసి,యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక శ్రద్ధాశక్తులు చూపించి ఆ రంగ అభివృద్ధికి పెద్ద పీట వేయగలిగితే మన దేశ రూపురేఖలు,ఆర్థిక స్థితిగతులు సమూలంగా మారిపోవడంతో పాటు,రైతన్నల బాగుదలకు కూడా ఒక బంగారు బాటను చూపినవారవుతారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.జై కిసాన్! అన్నదాత సుఖీభవ!దేశావ్యాప్తంగా కూడా వ్యవసాయ రంగం మరో పది కాలాల పాటు అత్యంత కనులపండుగగా సాగిపోతూ,అత్యంత తేజోవంతంగా ఒక వెలుగు వెలగాలి!


– బుగ్గన మధుసూదనరెడ్డి,(9000369660),

# బెంగాల్‌లో విజయానికి ద్వారాలు



● బిహార్ ఫలితాలు బిజెపికి మార్గసూచనలు ● బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ ● టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని తీవ్ర విమర్శలు

నదియమా : బిహార్ ఎన్నికల ఫలితాలు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కొత్త ద్వారాలు తెరిచాయని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నదియా జిల్లా తహెర్‌పుర్‌లో నిర్వహించిన బీజేపీ నిర్వహించిన ర్యాలీలో ఫోన్ ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల ర్యాలీకి హాజరుకాలేకపోయినందుకు క్షమాపణలు తెలిపారు.ప్రసంగంలో ప్రధాని మోదీ బంగాల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాలు ఇప్పటికీ వెనుకబాటుతో బాధపడుతున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంతాలకు ఆధునిక కనెక్టివిటీ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రహదారులు, రైల్వేలు, డిజిటల్ మౌలిక వసతుల ద్వారా బంగాల్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**ను అందుకే టీఎంసీ వ్యతిరేకిస్తోంది!**

టీఎంసీ తనను, బీజేపీని ఎంతగా వ్యతిరేకించినా, బంగాల్ అభివృద్ధిని మాత్రం ఆపకూడదని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర పురోగతిని అడ్డుకోవడం ప్రజలకు నష్టం కలిగించడమేనని అన్నారు. రాష్ట్రంలో అక్రమ చొరబాటుదారులు టీఎంసీ పరిరక్షణలోనే ఉన్నారని ఆరోపించారు. వారిని గుర్తించే ప్రక్రియకు సంబంధించిన ఎస్ఐఆర్ ()ను టీఎంసీ వ్యతిరేకిస్తోందని, చొరబాటుదారులు బయటపడకుండా కాపాడేందుకే ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి కావాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అవసరమని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. టీఎంసీ పాలనను మహా జంగిల్‌రాజ్గా అభివర్ణించిన ప్రధాని, రాష్ట్రంలో అవినీతి, బంధుప్రీతి, తృప్తిపరిచే రాజకీయాలే నడుస్తున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ ర్యాలీలో ప్రధాని మోదీ భారత జాతీయ గీత రచయిత రిషి బంకిమ్ చంద్ర ఛటర్జీని స్మరించుకున్నారు. వందే మాతరం గీతాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీ సేవలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఈ జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే త్రిపుర ఉదాహరణను ప్రస్తావించిన ప్రధాని, మూడు దశాబ్దాల వామపక్ష పాలన ఆ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని అన్నారు. బీజేపీ పాలనలోకి వచ్చిన తర్వాత త్రిపుర వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. అదే విధంగా బంగాల్ కూడా అభివృద్ధి బాట పట్టాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**వెనక్కి మళ్లిన మోదీ హెలికాప్టర్**

నిజానికి, తహెర్‌పుర్ ర్యాలీలో పాల్గొనాల్సింది. కానీ ప్రతికూల వాతావరణం కారణంగా మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి మళ్లాల్సి వచ్చింది. తహెర్‌పుర్ హెలిప్యాడ్ వద్ద అది దిగాల్సిఉండగా, దృశ్య గోచరత సరిగా లేక ల్యాండింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఉత్తర భారతాన్ని పొగమంచు కప్పేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు వెల్లడించారు. అసలేం జరిగిందంటే?

బంగాల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రధాని మోదీ, కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తహెర్‌పుర్‌కు బయల్దేరారు. అయితే పొగమంచు కారణంగా హెలిప్యాడ్‌పై ల్యాండింగ్‌కు వీలు కాలేదు. దాంతో పైలట్ ల్యాండింగ్‌కు కొద్దిసేపు ప్రయత్నించి విఫలమవడంతో హెలికాప్టర్ తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. వాతావరణ పరిస్థితి అనుకూలించేవరకు ప్రధాని అక్కడే వేచి చూశారని సదరు అధికారులు వెల్లడించారు. ఒకవేళ రోడ్డు మార్గంలో మోదీ అక్కడికి వెళ్తే, ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలగనుంది. దాంతో విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్ నుంచే ఆయన వర్చువల్‌గా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగాల్ తర్వాత ఆయన అసోం వెళ్లనున్నారు. అక్కడ రెండు రోజుల పాటు పర్యటించనున్నారు.

# భారత్- పాక్ యుద్ధాన్ని ట్రంప్ ఆపారు

● విలేకర్ల సమావేశంలో మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు ● శాంతి సాధనే అమెరికా లక్ష్యమని చెప్పిన రూబియో ● భారత్, పాక్ యుద్ధాన్ని ముగించినట్లు వెల్లడి

వాషింగ్టన్ : భారత్–పాకిస్థాన్ యుద్ధంపై అమెరికా మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపినట్లు విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి సాధనకు ట్రంప్ సర్కార్ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. విలేకరుల సమావేశంలో ఈ మేరకు రూబియో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.అధ్యక్షుడు డొనాల్డ్ శాంతి సాధనను అత్యున్నత లక్ష్యంగా తీసుకున్నారు. అమెరికాలోని ప్రజల రోజువారీ జీవితాలకు నేరుగా సంబంధం లేని ప్రపంచంలో ఎక్కడ ఘర్షణలు జరిగినా, వాటిని నివారించే ప్రయత్నం చేస్తున్నారం. భారత్–పాక్, రష్యా– ఉక్రెయిన్, థాయ్లాండ్–కంబోడియా, సుడాన్ వంటి అంతర్జాతీయ ఘర్షణల్లో అమెరికా చురుకుగా మధ్యవర్తిత్వం వహించింది. యుద్ధాన్ని లేదా ఘర్షణలను ముగించేందుకు, సాధ్యమైనంతవరకు మధ్యవర్తులుగా వ్యవహరించేందుకు మేం ఎప్పుడూ అవకాశాలను వెతుకుతూనే ఉంటాం. అయితే చర్చల ద్వారా ఒప్పందాలు కుదురవచ్చు. కానీ, వాటిని అమలు చేయడమే అసలైన సవాలు. ఇక రష్యా–ఉక్రెయిన్ యుద్ధం మాదీ కాదు. కానీ రెండు వైపులా మాట్లాడగలిగే శక్తి ఉన్న ఏకైక దేశం అమెరికానే అని మార్కో రూబియో తెలిపారు.అమెరికా కఠిన వలస విధానాలపై వస్తున్న విమర్శలను రూబియో ఖండించారు. దేశ భద్రత, సార్వభౌమాధికారం దృష్ట్యా వలస నియంత్రణ అవసరమని ఆయన స్పష్టం చేశారు. అమెరికా ప్రపంచంలోనే అత్యంత ఉదారమైన దేశాల్లో ఒకటి. కానీ ప్రతి సార్వభౌమ దేశంలాగానే, ఎవరు వస్తున్నారు అన్నది తెలుసుకునే హక్కు మాకుంది. అమెరికాలోకి వచ్చే వ్యక్తులు దేశ సామాజిక భద్రతా వ్యవస్థపై భారం కాకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అమెరికా విదేశాంగ విధానానికి మూలసూత్రం జాతీయ ప్రయోజనాలే. మా విధానాలు అమెరికాను మరింత సురక్షితంగా, బలంగా, సంపన్నంగా మారుస్తే చాలు. కనీసం వాటిలో ఒకదానికైనా ఉపయోగపడాలి అని మార్కో రూబియో పేర్కొన్నారు.ఈ ఏడాది ఏప్రిల్లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ క్రమంలో వందలాది మంది ముష్కరులు హతమయ్యారు. దీంతో భారత్– పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణం నెలకొంది. భారత్పై పాక్ వైమానిక దాడుల యత్నించగా, ఇండియా సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. కరాచీ పోర్టు, సైనిక స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసి దాయాది దేశాన్ని తీవ్రంగా దెబ్బకొట్టింది. ఈ క్రమంలో మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే ట్రంప్ మాత్రం ఈ యుద్ధాన్ని తానే ఆపినట్లు అనే సార్లు చెబుతూ వచ్చారు. పలు వేదికలపై ఇప్పటివరకు 60 సార్లుకు పైగా చెప్పారు. భారత్, పాకిస్థాన్ను 350 శాతం సుంకాలతో బెదిరించి, రెండు అణుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించానని



తెలిపారు. తాము యుద్ధానికి వెళ్లబోవడం లేదని భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు ఫోన్ చేశారని పేర్కొన్నారు. అయితే ఇదే విషయంపై భారత్ పలుమార్లు వివరణ ఇచ్చింది. కాల్పుల విరమణను పాకిస్థాన్ కోరిందని వెల్లడించింది. ఇందులో మూడో పక్షం జోక్యం లేదని స్పష్టం చేసింది. అయినప్పటికీ ట్రంప్ తన వైఖరిని మార్చుకోలేదు. తాను భారత్– పాక్ యుద్ధాన్ని ఆపానని పాత పాటే పాడుతున్నారు.




# ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల

● కానరాని ట్రంప్ ఫొటోలు, డాక్యుమెంట్లు ● అమ్మాయిలతో మైఖెల్ జాక్సన్, బిల్ క్లింటన్! ● ట్రంప్ ఫొటోలను కావాలనే దాచారంటున్న విపక్ష డెమొక్రాట్లు ● చట్టానికి లోబడే ఫైల్స్‌లో మార్పులు చేస్తున్నామన్న అమెరికా న్యాయశాఖ

వాషింగ్టన్ : సంచలనం సృష్టించిన సెక్స్ రాకెట్‌కు సంబంధించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను అమెరికా న్యాయశాఖ శువారం తెల్లవారుజామున విడుదల చేసింది. అయితే వీటిలో ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సంబంధించిన ఫొటోలు కానీ, డాక్యుమెంట్లు కానీ పెద్దగా లేకపోవడం గమనార్హం. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో వేలాది డాక్యుమెంట్లు, ఫొటోలను తాము పరిశీలించాము, వాటిలో ట్రంప్ ప్రస్తావన కలిగిన ఫొటోలు, డాక్యుమెంట్లు పెద్దగా కుపించలేదంటూ న్యూయార్క్ టైమ్స్ ఓ కథన్నా ప్రచురించింది. చాలావరకు డాక్యుమెంట్లు, ఫొటోలలో సవరణలు జరిగినట్లు గుర్తించాము పేర్కొంది. ప్రత్యేకించి ట్రంప్ ప్రస్తావన కలిగిన డాక్యుమెంట్లు, ఫొటోలలో సమాచార్ను మార్చినట్లు కుపిస్తోందు ఆరోపించింది.

**విడుదలైన ట్రంప్ ఫొటోలివీ**

తాజాగా విడుదలైన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్, ఆయన భార్య మెలాయా ట్రంప్ సెక్స్ రాకెట్ నిర్వాహకుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో కలిసి దిగిన ఫొటోలు ఉన్నాయి. జెఫ్రీ ఎప్‌స్టీన్ సహాయకురాలు ఘిస్లయిన్ మ్యాక్స్‌వెల్‌తోనూ ట్రంప్ దంపతులు ఫొటోలు దిగారు. ఎప్‌స్టీన్ ఎస్టేట్‌కు ట్రంప్ రాకపోకలు సాగించిన విమాన సర్వీసుల సమాచారం జెఫ్రీ ఎప్‌స్టీన్ డైరీలో రాసి ఉన్న ఫొటో ఒకటి ఉంది. వాస్తవాకి ఈ ఫొటోలను గతంలోనే అమెరికా న్యాయశాఖ విడుదల చేసింది. ఎప్‌స్టీన్ ఎస్టేట్‌లో ట్రంప్ కార్యకలాపాలకు సంబంధించిన కొత్త ఫొటోలేవీ ఈ ఫైల్స్‌లో లేకపోవడం గమనార్హం. గతంలో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ విచారణలో జెఫ్రీ ఎప్‌స్టీన్ సహాయకురాలు ఘిస్లయిన్ మ్యాక్స్‌వెల్ కీలక వివరాలను వెల్లడించింది. ఎప్‌స్టీన్ ఎస్టేట్‌కు ట్రంప్ తరచూ వచ్చి వెళ్తుండే వారు తెలిపింది. ఎప్‌స్టీన్ తరఫున వాదనలు మిపించిన క్రిమినల్ డిఫెన్స్ న్యాయవాది అలాన్ డెర్‌షోవిట్జ్ 2016లో కోర్టులో కీలకమైన సాక్ష్యాన్ని చెప్పారు. తాను చాలాసార్లు ఎప్‌స్టీన్ ఇంట్లో ట్రంప్‌ను చూశాను ఆయన పేర్కొన్నారు. అయితే ఎప్‌స్టీన్‌ను ట్రంప్ ఎందుకు కలిసే వారో చెప్పలేదు. ఇలాంటి విషయాలు బహిర్గతమైన ప్రతిసారీ, తనకు ఎప్‌స్టీన్‌తో పరిచయమే లేదు ట్రంప్ చెబుతూ వచ్చారు. ఫ్లోరిడాలోని తన మారలాగో ఎస్టేట్‌కు చెందిన ఓ ఉద్యోగి ఎప్‌స్టీన్ రిక్రూట్ చేసుకున్నాడు, దీంతో 2000వ దశకం ఆరంభంలోనే అతడితో స్నేహన్ని తెంచుకున్నాను ట్రంప్ ఒకసారి తెలిపారు.

**అమ్మాయిలతో మైఖెల్ జాక్సన్, బిల్ క్లింటన్**

పాప్ స్టార్ మైఖెల్ జాక్సన్, మాజీ అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, ఘిస్లయిన్ మ్యాక్స్‌వెల్, మైక్ జాగర్, వుడీ అలెన్, నోమ్ ఛామ్‌స్కీ వంటి ప్రముఖుల ఫొటోలు కూడా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఉన్నాయి. వీరంతా సెక్స్ రాకెట్ నిర్వాహకుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో కలిసి ఫొటోలు దిగారు. ఈ ఫొటోలన్నీ ఎప్‌స్టీన్‌కు చెందిన సొంత ఎస్టేట్‌లో దిగినవే. ఎప్‌స్టీట్ ఎస్టేట్‌లో చాలా ప్రదేశాల్లో బిల్ క్లింటన్ ఫొటోలు దిగారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ సహాయకురాలు ఘిస్లయిన్ మ్యాక్స్‌వెల్‌తో కలిసి హాట్ టబ్‌లో స్విమ్మింగ్ చేస్తూ బిల్ క్లింటన్ దిగిన ఫొటోను కూడా రిలీజ్ చేశారు. ఈ హాట్ టబ్‌లోనే మరో గుర్తుతెలియు వ్యక్తి కూడా ఉన్నారు. ఎప్‌స్టీన్, బిల్ క్లింటన్‌లతో కలిసి మైఖెల్ జాక్సన్ దిగిన ఫొటోలు సైతం రిలీజయ్యాయి. నగ్నంగా ఉన్న యువతి పెయింటింగ్ ఎదుట ఎప్‌స్టీన్, మైఖెల్ జాక్సన్ నిలబడి ఒక ఫొటో దిగారు. మరో ఫొటోలో మైఖెల్ జాక్సన్ భుజంపై బిల్ క్లింటన్ చేయి వేసుకొని నిలబడి ఉండగా, వారి పక్కనే ప్రముఖ సింగర్ దయానా రోస్, ఓ యువతి నిలబడి ఉన్నారు.

**అలాంటి ఫైల్స్‌ను అస్సలు విడుదల చేయం : అమెరికా న్యాయశాఖ**

శుక్రవారం అర్ధరాత్రి నుంచి రాబోయే కొన్ని వారాల పాటు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల ప్రక్రియ కొనసాగుతుందు అమెరికా న్యాయశాఖకు చెందిన డిప్యూటీ అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచే తెలిపారు. ఎందుకంటే ఆ ఫైల్స్ పెద్దసంఖ్యలో ఉన్నాయి. వాట్నుంటి మేం నిశితంగా తుఖీ చేస్తున్నాం. చట్టం ప్రకారం సెక్స్ స్కాంలో బాధిత టీనేజీ యువతుల ఫొటోలు, పేర్లు బయటికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఫొటోలలో వాళ్ల మొహాలను బ్లర్ చేస్తున్నాం. చట్టాకి లోబడే ఈ మార్పులు చేస్తున్నాం. బాధిత టీనేజీ యువతుల సమాచారం బయటికి రాకుండా చూస్తున్నాం. ఆ యువతులను లైంగికంగా వేధిస్తున్నట్లు ఉన్న మెటీరియల్‌ను బహిర్గత పర్చడం లేదు. అమెరికా విదేశాంగ నీతికి, జాతీయ భద్రతకు విఘాతం కలిగించే ఫైళ్లను కూడా విడుదల చేసేది లేదు. ఈ స్కాంపై జరిగే దర్యాప్తునకు భంగం కలిగించే సమాచార్ను కూడా రిలీజ్ చేయం. అమెరికాలోని ప్రముఖులను ఎప్‌స్టీన్ బ్లాక్‌మెయిల్ చేశాడనే ఆధారాలేవీ మా సమీక్షలో దొరకలేదు అు టాడ్ బ్లాంచే వెల్లడించారు.

**చట్టాలను న్యాయశాఖ అధికారులు ఉల్లంఘించారు : విపక్ష నేతలు**

జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైళ్లలో అమెరికా న్యాయశాఖ భారీ మార్పులు చేసిందు విపక్ష డెమొక్రటిక్ పార్టీకి చెందిన అమెరికా కాంగ్రెస్ సభ్యులు రాబర్ట్ గార్షియా, జేమీ రస్కిన్ ఆరోపించారు. ఈవిధంగా చేయడం ద్వారా అమెరికా చట్టాలను న్యాయశాఖ అధికారులు ఉల్లంఘించారు విమర్శించారు. ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌కు సంబంధించిన అసలు సాక్ష్యాలు బయటికి రాకుండా డొనాల్డ్ ట్రంప్ సర్కారు అడ్డుకుంటోందు వారు తెలిపారు. అమెరికా న్యాయశాఖ తీరుపై డెమొక్రటిక్ పార్టీకి చెందిన అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు రో ఖన్నా విచారం వ్యక్తం చేశారు.

దీనిపై తదుపరిగా న్యాయపరంగా ఏం చేయాలనేది ఆలోచిస్తున్నాము ఆయన తెలిపారు. 'ఎప్‌స్టీన్ ఫైల్స్ ట్రాన్స్‌పరెన్సీ చట్టం' అమలుకు ట్రంప్ సర్కారు తూట్లు పొడిచిందు మండిపడ్డారు. ఒక డాక్యుమెంట్‌తో పాటు 119 పేజీలలో సాక్ష్యాల సమాచార్ను పూర్తిగా మార్చేశారు రో ఖన్నా తెలిపారు.

**మిస్టరీ : జైలులోనే ఎప్‌స్టీన్ ఆత్మహత్య ?**

ఫ్లోరిడా రాష్ట్రంలోని ఓ ప్రైవేట్ ఎస్టేట్‌లో జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌ను నడుపుతున్నాడనే సమాచారం 2005 మార్చిలో వెలుగుచూసింది. 14 ఏళ్ల బాధిత యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది. తమ కుమార్తెను ఎప్‌స్టీన్ లైంగికంగా వేధించాడు వారు ఫిర్యాదు చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఒక బడా ఫైనాన్షియర్.

అతడే సెక్స్ రాకెట్‌ను నడిపేవాడు దర్యాప్తులో గుర్తించారు. దీంతో 2006 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్టు చేశారు. అప్పట్లో అతడు 13 నెలలు జైలులో ఉన్నాడు. అనంతరం విడుదలయ్యాడు. మళ్లీ 2019 జులై 6న ఎప్‌స్టీన్‌ను న్యూయార్క్‌లో అరెస్టు చేశారు. 2019 ఆగస్టు 10న జైలులోనే అనుమానాస్పద స్థితిలో అతడు చుపోయాడు. ఎప్‌స్టీన్ జైలులో ఆత్మహత్య చేసుకున్నాడు పోలీసులు వెల్లడించారు.



# ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్

● గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించింది ● పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసింది ● కేంద్ర నిర్ణయాలను తప్పుపట్టిన సోనియాగాంధీ

న్యూఢిల్లీ: ఉపాధి హామీ పథకమైన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారు ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ–జి రామ్ జి)బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందు, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందు తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందు అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు.20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్ఆర్ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడాకి దోహదపడింది. ఎంజీఎన్ఆర్ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారాకి పటిష్టమైన అడుగు వేశాం అు సోనియాగాంధీ చెప్పారు.

**రైతుల ప్రయోజనాలపై మోదీ దాడ్**

దేశంలో కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లే వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందు, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందు సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏతో ఉపాధి వలసలకు కళ్లెం పడిందు, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందు, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయు చెప్పారు.

అయితే ఎంజీఎన్ఆర్ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందు, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందు తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందు అన్నారు.

**నల్లచట్టాకి వ్యతిరేకంగా పోరాటం**

ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టాకి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదు, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదు, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించాము చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూమిల్లే పేదల ప్రయోజనాలపై దాడి జరిపారు అన్నారు. ఈ దాడి ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నాము చెప్పారు.

20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడాను, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టాకి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నాను చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారు తెలిపారు.పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున వీబీ–జీ రామ్ జీ బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీ అవమాంచి, మ హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతాము మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.




## డెంటల్ కాలేజీలకు సుప్రీం కోర్టు భారీ ఫైన్

ఏకంగా రూ.100 కోట్లు చెల్లించాలంటూ ఆదేశం



న్యూఢిల్లీ : విద్యను వ్యాపారంగా మార్చి, నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమ మార్గాల్లో సీట్లు అమ్ముకుంటున్న విద్యాసంస్థల ఆటకట్టించింది సుప్రీం కోర్టు. రాజస్థాన్‌లోని 10 డెంటల్ కళాశాలలు చేసిన అడ్మిషన్ల అక్రమాలపై అత్యున్నత న్యాయస్థానం నిప్పులు చెరిగింది. మేనేజ్‌మెంట్ కోటా పేరుతో మెరిట్‌ను పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు కల్పించినందుకు గానూ ఒక్కో కాలేజీకి రూ. 10 కోట్ల చొప్పున.. ఏకంగా రూ. 100 కోట్ల పెనాల్టీ విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. నిర్ణీత గడువులోగానే వీటిని చెల్లించాలని పేర్కొంది.

**ఎస్సీ ఫైన్స్ రాజస్థాన్ డెంటల్ కాలేజీలు** :ఆ డెంటల్ కాలేజీలకు సుప్రీం కోర్టు భారీ ఫైన్.. ఏకంగా రూ.100 కోట్లు చెల్లించాలంటూ ఆదేశం, ఎందుకంటే? ఎస్సీ ఫైన్స్ రాజస్థాన్ డెంటల్ కాలేజీలు: దేశంలోని వైద్య, దంత వైద్య విద్యలో జవాబుదారీతనాన్ని పెంచే దిశగా సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రవేశ నిబంధనలను తుంగలో తొక్కి.. ఇష్టారాజ్యంగా అడ్మిషన్లు చేపట్టిన రాజస్థాన్‌లోని పది ప్రైవేట్ డెంటల్ కళాశాలలపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గానూ ఒక్కో కళాశాలకు రూ. 10 కోట్ల చొప్పున మొత్తం రూ. 100 కోట్ల భారీ జరిమానా విధిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేసింది.రాజస్థాన్‌లోని కొన్ని ప్రైవేట్ డెంటల్ కాలేజీలు నీట్ () నిబంధనలను, మెరిట్ జాబితాను పక్కనబెట్టి.. అనర్హులకు ప్రవేశాలు కల్పించాయనే ఆరోపణలపై సుదీర్ఘ కాలంగా విచారణ జరుగుతోంది. నిర్ణీత కౌన్సెలింగ్ ప్రక్రియను అనుసరించకుండా, కేవలం లాభాపేక్షతోనే ఈ అడ్మిషన్లు జరిగాయని న్యాయస్థానం నిర్ధారించింది. విద్యాసంస్థలు ఎప్పుడూ వ్యాపార కేంద్రాలుగా మారకూడదని స్పష్టం చేసింది. నిబంధనలను ఉల్లంఘించిన ప్రతి కళాశాల రూ. 10 కోట్ల జరిమానాను నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు చెల్లించాలని స్పష్టం చేసింది.అంతేకాకుండా అక్రమ మార్గాల్లో ప్రవేశం పొందిన విద్యార్థుల విషయంలో కూడా కోర్టు కఠినంగా వ్యవహరించింది. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని నేషనల్ మెడికల్ కమిషన్ , డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ()ను ఆదేశించింది. ఈ జరిమానా ద్వారా వసూలైన నిధులను రాష్ట్రంలోని వైద్య మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం లేదా పేద విద్యార్థుల విద్య కోసం వినియోగించాలని కోర్టు సూచించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో వణుకు పుట్టిస్తోంది. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా పేరుతో అక్రమాలకు పాల్పడే సంస్థలకు ఇది గట్టి దెబ్బగా నిలుస్తోంది.కేవలం రాజస్థాన్‌కే పరిమితం కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని వైద్య, దంత వైద్య కళాశాలలు ప్రవేశాల విషయంలో పారదర్శకత పాటించాల్సిందేనని న్యాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. విద్యా వ్యవస్థలో మెరిట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, ధనబలంతో సీట్లు పొందే సంస్కృతిని అరికట్టాలని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

## ఇమ్రాన్ దంపతులకు చెరో 17 ఏళ్ల జైలు శిక్ష

● రూ.1.64 కోట్లు చొప్పున జరిమానా

● తోషఖానా 2 కేసులో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు



ఫ్యాలీమార్ : తోషఖానా–2 అవినీతి కేసులో పాకిస్థాన్ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎఫ్ఐఏ)కు చెందిన ప్రత్యేక కోర్టు శనివారం సంచలన తీర్పును వెలువరించింది. మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలకు చెరో 17 ఏళ్ల జైలుశిక్షను న్యాయస్థానం విధించింది. 2021 మే నెలలో పాకిస్థాన్ పర్యటన సందర్భంగా నాటి ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఇటాలియన్ లగ్జరీ బ్రాండ్ బుల్గారీకి చెందిన బంగారు ఆభరణాల సెట్‌ను బహూకరించారు. ఈవిధంగా ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులకు అందే గిఫ్టులు పాకిస్థాన్ ప్రభుత్వ తోషాఖానా విభాగానికి చేరుతాయి.అయితే ఇమ్రాన్ ఖాన్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి ఆ ఆభరణాల సెట్‌ను తక్కువ ధరకే తోషాఖానా నుంచి కొనేశారనే అభియోగంతో 2024 జులైలో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం కేసు నమోదు చేసింది. తోషాఖానా నుంచి విలువైన చేతి గడియారాలు, వజ్ర ఆభరణాలు, బంగారు ఆభరణాలను కారు చౌకగా ఇమ్రాన్ ఖాన్ దంపతులు దక్కించుకున్నారనే అభియోగాలను మోపారు. ఇదే తోషఖానా–2 అవినీతి కేసు. ఇందులో ఇమ్రాన్, బుష్రా బీబీ దోషులు అని తేలడంతో ప్రత్యేక ఎఫ్ఐఏ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ షారుఖ్ అర్జుమంద్ తాజా తీర్పును ఇచ్చారు. దీనిపై హైకోర్టులో అప్పీల్ చేస్తామని ఇమ్రాన్ ఖాన్ దంపతుల తరఫు న్యాయవాదులు ప్రకటించారు.

**దయతో శిక్షను తగ్గించా : జడ్జ్**

రావల్పిండి నగరంలోని అడియాలా జైలులోనే తోషఖానా–2 అవినీతి కేసుకు సంబంధించిన వాదోపవాదనలన్నీ జరిగాయి. శనివారం ఉదయం అడియాలా జైలులో ప్రత్యేక కోర్టు జడ్జి ఎదుట ఇమ్రాన్, బుష్రా బీబీలను హాజరుపరిచారు. వారి ఎదుటే న్యాయమూర్తి తీర్పును చదివి వినిపించారు. వారిద్దరికి చెరో 17 ఏళ్ల జైలుశిక్షతో పాటు రూ.1.64 కోట్లు చొప్పున జరిమానాను కూడా జడ్జి షారుఖ్ అర్జుమంద్ విధించారు. ప్రధానమంత్రి హోదాలో పాకిస్థాన్‌తో నేరపూరిత విశ్వాస ఘాతుకానికి పాల్పడినందుకు పదేళ్ల కఠిన కారాగార శిక్షను, అధికారాన్ని దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడినందుకు మరో ఏడేళ్లను శిక్షను విధిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. ఇమ్రాన్ ఖాన్ ఇప్పుడు 73 ఏళ్ల వయసులో ఉన్నందున, బుష్రా బీబీ మహిళ అయినందుకు దయాభావంతో వీలైనంత తక్కువ శిక్షనే విధించామని జడ్జి షారుఖ్ అర్జుమంద్ వ్యాఖ్యానించారు.

**బెయిలు వచ్చినా జైలుకే పరిమితం**

వాస్తవానికి తోషఖానా–2 కేసులో 2024 అక్టోబరులో బుష్రా బీబీకి ఇస్లామాబాద్ హైకోర్టు బెయిలును మంజూరు చేసింది. ఈ కేసులోనే కొన్ని నెలల తర్వాత ఇమ్రాన్‌కు కూడా బెయిలు వచ్చింది. కానీ 2024 డిసెంబరులో ఈ కేసులో నేర దర్యాప్తునకు కోర్టు ఆదేశాలు జారీ అయ్యాయి. పలు ఇతరత్రా కేసుల్లోనూ నిందితులుగా ఉండటంతో ఇమ్రాన్ ఖాన్ దంపతులు రావల్పిండి నగరంలోని అడియాలా జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఈనేపథ్యంలో జైలులోనే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి, అక్కడే న్యాయవిచారణ జరిపించారు. ఈక్రమంలో అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో 2025 సంవత్సరం జనవరి 17న మరో కోర్టు ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. ఇమ్రాన్, బుష్రా బీబీ దోషులు అని తేల్చింది. ఇమ్రాన్‌కు 14 ఏళ్లు, బుష్రాకు ఏడేళ్ల జైలుశిక్షను విధించింది.ఇక ఈ ఏడాది(2025) అక్టోబరులో ప్రత్యేక కోర్టులో తోషఖానా–2 కేసుపై న్యాయ విచారణ జరిగింది. తమపై చేసిన అన్ని అభియోగాలను ఇమ్రాన్ ఖాన్ దంపతులు ఖండించారు. రాజకీయ దురుద్దేశంతో తమపై ఆ కేసులు పెట్టారని తెలిపారు. పాకిస్థాన్ రాజకీయాల నుంచి తమను దూరం చేసేందుకే ఈ కుట్ర జరిగిందన్నారు. తోషాఖానా పాలసీ–2018 ప్రకారమే తాను నిర్ణయాలను తీసుకున్నానని ఇమ్రాన్ తెలిపారు. పాకిస్థాన్ ఖజానాకు నిర్దిష్ట నగదును చెల్లించిన తర్వాతే ఆ గిఫ్టులను తాను తీసుకున్నానని ఆయన చెప్పారు. ఇవే వాదనలతో తదుపరిగా హైకోర్టు తలుపులను ఇమ్రాన్ దంపతులు తట్టనున్నారు.

ప్రతికూల వాతావరణం..

## వెనక్కి మళ్లిన మోడీ హెలికాప్టర్



న్యూఢిల్లీ : ప్రతికూల వాతావరణం కారణంగా ప్రధాని మోదీ ప్రయా ణిస్తోన్న హెలికాప్టర్ వెనక్కి మళ్లాల్సి వచ్చింది. పశ్చిమబెంగాల్‌లోని తాహెర్‌పుర్ హెలిప్యాడ్ వద్ద అది దిగాల్సిఉండగా.. దృశ్య గోచరత సరిగా లేక ల్యాండింగ్‌కు అంతరా యం ఏర్పడింది ఉత్తర భారతాన్ని పొగ్గ మంచు కప్పేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు వెల్లడించారు.పశ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రధాని మోదీ కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తాహెర్‌పుర్‌కు బయల్దేరారు. అయితే పొగమంచు కారణంగా హెలిప్యాడ్‌పై ల్యాండింగ్‌కు వీలు కాలేదు. దాంతో పైలట్ ల్యాండింగ్‌కు కొద్దిసేపు ప్రయత్నించి విఫలమవడంతో హెలికాప్టర్ తిరిగి కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. వాతావరణ పరిస్థితి అనుకూలించేవరకు ప్రధాని అక్కడే వేచి చూశారని సదరు అధికారులు వెల్లడించారు.

# పరిశుభ్రత ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుంది చంద్రబాబు

● స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి ● పారిశ్రామిక కార్మికులతో ముచ్చటించిన సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామిక కార్మికులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిశుభ్రత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే కీలక అంశమని అన్నారు. మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, కొ ణ తా ల రామ కృ ష్ణ తో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విషయంలో ప్రజల నుంచి లభిస్తున్న సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో పనికిరాని వస్తువులను సేకరించి వాటికి బదులుగా నిత్యావసరాలు అందించే స్వచ్ఛ రథాలను పరిశీలించిన సీఎం, అవి ప్రజలకు ఎంత మేరకు ఉపయోగపడుతున్నాయో స్థానికులను ప్రశ్నించారు. అనంతరం చెత్తను కంపోస్ట్‌గా మార్చే యార్డును సందర్శించి, అక్కడ తయారవుతున్న ఎరువులు రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉన్నాయో రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కంపోస్ట్ ఎరువుల వాడకం వల్ల దిగుబడి పెరిగిందని ముఖ్యమంత్రికి తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రజా వేదికలో విద్యార్థులు పరిశుభ్రతా ప్రమాణాలు పాటిస్తామని సభికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలందించిన పారిశుధ్య కార్మికులను ముఖ్యమంత్రి సత్కరించి మొమెంటోలు అందజేశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్‌ను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పంచాయతీరాజ్ శాఖ, సెర్ప్ మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, దేశమంతటా స్ఫూర్తినిచ్చేలా స్వచ్ఛ భారత్ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలే శాశ్వతంగా నిలుస్తాయని, అటువంటి కార్యక్రమాల ద్వారానే ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని, అప్పుడే సమాజంలో సానుకూల మార్పు వస్తుందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛ ఉద్యమానికి ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు నిజమైన స్వచ్ఛ సేవకులని చెబుతూ వారికి ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేశారు.సర్క్యులర్ ఎకానమీ పాలసీ ద్వారా రీసైక్లింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇంటింటా చెత్త సేకరణ, తడి%-%పొడి చెత్త వేర్పాటు విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి వివరించారు. ఇది బలవంతపు కార్యక్రమం కాదని, భావితరాల కోసం చేపట్టిన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, బాటిళ్లు వంటి వ్యర్థాలను సేకరించి వాటికి విలువకు తగిన సరుకులు అందిస్తున్నామని తెలిపారు. వేస్ట్ నుంచి సంపద సృష్టి జరుగుతోందని, చెత్తను కంపోస్ట్‌గా మార్చి రైతులకు విక్రయించడం ద్వారా వ్యవసాయ రంగానికి మేలు జరుగుతోందని చెప్పారు. గతంలో ఎక్కువ రసాయన ఎరువులు వాడిన రైతులు ఇప్పుడు కంపోస్ట్ ఎరువుల వైపు మళ్లుతున్నారని తెలిపారు. పారిశుధ్య కార్మికుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, స్వచ్ఛాంధ్ర సాకారం కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జూన్ 2026 నాటికి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యాన్ని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర సచివాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేశామని తెలిపారు. గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా వదిలిందని విమర్శించారు. జనవరి 26 నాటికి రోడ్లపై



చెత్త కనిపించకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రస్తుతం 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు పనిచేస్తున్నాయని, వీటి సంఖ్యను త్వరలో 100కు పెంచి మరిన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 5 లక్షల ఇళ్లలో హోం కంపోస్ట్ లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 3.91 లక్షల ఇళ్లలో అమలులో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో 10 లక్షల ఇళ్లకు లక్ష్యంగా పెట్టుకుంటే 3.30 లక్షల ఇళ్లలో అమలవుతోందని వివరించారు. మార్చి 26 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇంటి వద్దే కూరగాయలు పండించుకుని తింటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాల్సిందేనని, అన్ని గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై మాట్లాడానని, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దృష్టి పెట్టామని చెప్పారు. ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకొచ్చి ప్రజలకు వేగంగా, పారదర్శకంగా, ఎలాంటి అక్రమ రుసుములు లేకుండా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలన ఎలా ఉండాలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడతామని పేర్కొన్నారు. తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని కలిసి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్-6 హామీలను అమలు చేసి రుణం తీర్చుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

# పీపీపీపై సంతకం ఢిల్లీలో.. డ్రామా గల్లీలో వైసీపీ ద్వంద్వ వైఖరి

● జగన్ రెడ్డి ఇంకా భ్రమలో నే బతుకుతున్నాడు ● కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామా, ఇప్పుడు సంతకాల డ్రామా
● మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ ఖర్చు చేసింది సున్నా ● పీపీపీ అంటే జగన్ కు అర్థం తెలిసి కూడా విషం చిమ్ముతున్నాడు
● సూపర్ సిక్స్‌తో పాటు ఎన్నో పథకాల ను అమలు చేశాం ● పీపీపీలో మెడికల్ కాలేజీలను పూర్తి చేసి పేదల కు ఉచితంగా

కార్పొరేట్ వైద్యం అందజేస్తాం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని రాష్ట్ర మంత్రి బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సంజీవరెడ్డిగారి సవిత మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలను ఏదో ఒక విధంగా తప్పుదోవ పట్టించి 'డైవర్షన్' రాజకీయం చేయాలని ఆయన చూస్తున్నారని, కానీ ప్రజలే ఆయన్ను రాజకీయాల నుండి డైవర్షన్ చేసి ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో జగన్ గారివి అన్నీ పచ్చి అబద్ధాలే. మీ ఎంపీలు ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో పీపీపీ మోడల్కు మద్దతు తెలుపుతూ సంతకాలు పెడతారు. కానీ మీరు మాత్రం ఇక్కడ గల్లీకి వచ్చి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. పీపీపీ మోడల్ ద్వారా ఇతర రాష్ట్రాలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో ఈరోజు ప్రజలందరికీ క్లారిటీ ఉందన్నారు. గతంలో కోడికత్తి డ్రామాలు, గులకరాయి డ్రామాలతో ప్రజలను నమ్మించవచ్చని భావించారు. ఇప్పుడు మళ్ళీ 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకానికి తెరలేపారు. గతంలో మిమ్మల్ని నమ్మి మోసపోయామని గ్రహించిన ప్రజలు, ఈసారి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చంద్రబాబు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మెడికల్ కాలేజీల ఏర్పాటుపై జగన్ మాటల్లో వాస్తవం లేదని విమర్శించారు. "17 కాలేజీలు తెచ్చానని చెప్పుకుంటున్న జగన్ గారు, వాటి కోసం రాష్ట్రం నుండి పెట్టిన పెట్టుబడి సున్నా. ఖర్చు పెట్టిన రూ.1550 కోట్లు కూడా కేంద్ర నిధులే. కాలేజీలు ఏ దశలో ఉన్నాయి? మీరు చేసిన ఖర్చు ఎంత? అనే విషయాలపై మా ఆరోగ్య శాఖ మంత్రి గారు త్వరలోనే లెక్కలతో సహా మీ ముసుగు తొలగిస్తారని అన్నారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య విద్యను, మెరుగైన వైద్యాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకే పీపీపీ మోడల్లో కాలేజీలను పూర్తి చేయాలని నిర్ణయించాం. ఈ విషయంలో ప్రధాని మోడీ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్నది ఒక గొప్ప నిర్ణయం. మరి మోడీ గారు, చంద్రబాబు గారు తప్పు చేసినట్లా? ప్రజలకు మేలు జరుగుతుంటే దాని మీద కూడా రాజకీయం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. మేము క్లారిటీగా ఉన్నాం.. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్లో పూర్తి చేస్తాం, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తాం. మీలాగా పరిపాలనను గాలికి వదిలేసే ప్రసక్తే లేదు.పీపీపీ మోడల్ అంటే ఏమిటో మీకు తెలుసు, ఇతర రాష్ట్రాల్లో అది ఎంత సక్సెస్ అయిందో కూడా మీకు తెలుసు. కానీ కేవలం రాజకీయ లబ్ధి కోసమే విషం కక్కుతున్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను బెదిరించడం.. ప్రపంచ బ్యాంకుకు ఉత్తరాలు రాసి రాష్ట్రానికి అప్పు పుట్టకుండా చేయడం.. పెట్టుబడిదారులు రాకుండా అడ్డుకోవడం.. ఇదా మీ రాజకీయం? మీరు ఏం చేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మరు. ఆఖరికి మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరంటే మీ వ్యక్తిత్వం ఏంటో అర్థమవుతోందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అన్ని శాఖలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని అన్నారు. "సూపర్ సిక్స్ పథకాలతో పాటు చెప్పని ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఐటీ శాఖ మంత్రి లోకేశ్ గారు దేశవిదేశాలు తిరిగి భారీగా పెట్టుబడులను, పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశాం.

రోడ్లపై గుంతలు పూడ్చడం దగ్గర నుండి మహిళా సంక్షేమం వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వివరించారు. "జగన్ గారూ.. మీలాగా మేము పరిపాలనను గాలికి వదిలేయలేదు. రాజధానిని నాశనం చేసి, పోలవరాన్ని పడకేయించి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేసిన చరిత్ర మీది. ప్రజాధనంతో కట్టిన ప్రజావేదికను కూల్చారు, బీసీ భవనాలను, గురుకులాలను పట్టించుకోలేదు. బీసీలపై అక్రమ కేసులు పెట్టారు. మీ దెబ్బకు ఉన్న పరిశ్రమలు కూడా రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయి. కానీ మేము మీరు గాలికి వదిలేసిన మెడికల్ కాలేజీలను, టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలైన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. మీలాంటి డైవర్షన్ పాలిటిక్స్ మాకు అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సలహాలు ఉంటే ఇవ్వండి,



అంతేగానీ అభివృద్ధిని అడ్డుకుంటూ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మిగిలిపోవద్దు. మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్లో పూర్తి చేసి తీరుతాం, ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందిస్తాం. అధికారంలోకి వస్తాం.. గుడ్డలు ఊడదీసి కొడతాం.. పోలీసులు సముద్రంలో దాక్కున్నా వదిలిపెట్టం అంటూ జగన్ గారు మాట్లాడుతున్నారు. జగన్ గారూ.. ముందు ఆ భ్రమల్లోంచి బయటకు రండి. గతంలో 'నేనే 30 ఏళ్ల ముఖ్యమంత్రిని' అని రొమ్ము విరుచుకుని చెప్పారు కదా.. మరి ప్రజలు మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఎందుకు ఇవ్వలేదో ఒక్కసారి ఆలోచించుకోండి. మీ పార్టీ ఉనికి కోల్పోయింది, మీ చాప్టర్ క్లోజ్ అయిపోయిందని ఘాటుగా విమర్శించారు. "మీరు చేసేవన్నీ డైవర్షన్ పాలిటిక్స్ అని ప్రజలకు అర్థమైపోయింది.

ఆ కోటి సంతకాలకి ఏవైనా ఆధార్ ప్రూఫ్లు ఉంటే అవి కూడా జత చేయండి. ఎందుకంటే ప్రజలు మీతో ప్రయాణించడానికి సిద్ధంగా లేరు. మీరు ఎన్ని నాటకాలు ఆడినా, ప్రజలు మీ వైపు తిరిగి చూసే పరిస్థితి లేదన్నారు.మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్లో పూర్తి చేసి తీరుతాం. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను, అత్యుత్తమ వైద్య సేవలను అందజేస్తాం. ఈ రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చంద్రబాబు గారి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. మళ్ళీ మళ్ళీ అధికారంలోకి వచ్చేది కూటమి ప్రభుత్వమే అన్న విషయం గుర్తుంచుకోండని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోకుండా, ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి సహకరించండి. ప్రజల సొమ్ముతో కట్టిన ఆస్తులను కాపాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం మేము పని చేస్తున్నాం. మీ బెదిరింపులకు, డ్రామాలకు ప్రజలు భయపడరని హెచ్చరించారు.

# రాష్ట్రంలో గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయటమే లక్ష్యం

● నాలుగో ఏడాది కూడా ఇంధన పరిరక్షణ లో జాతీయ స్థాయిలో మొదటి స్థానం ● ప్రతి గ్రామంలో సోలా ర్ రూఫ్ ప్రోత్సహించడం ద్వారా ఎనర్జీ ఆదా చేయొచ్చు ● ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడమంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) ఛైర్మన్ కె. విజయానంద్



విజయవాడ : కర్బన రహితంగా రాష్ట్రాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) ఛైర్మన్ కె. విజయానంద్ స్థానిక వివంతా హోటల్ లో శనివారం ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ వాలిడిక్టరీ కార్యక్రమం-2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ సెర్మనీ, షార్ట్ వీడియో కాంపిటీషన్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) ఛైర్మన్ కె. విజయానంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంధన పరిరక్షణలో గత నాలుగేళ్లుగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు. 2015 లో హుదూద్ తుపాను తర్వాత వైజాగ్ నగరంలోని స్ట్రీట్ లైట్లన్నింటినీ ఎల్ఈడీ లైట్లుగా మార్చామని దీనివల్ల దాదాపు 45% వరకు ఇంధన పొదుపు సాధ్యమైందన్నారు. ఈ లైట్ల ను రిమోట్ ద్వారా మానిటర్ చేయడానికి సిసిఎంఎస్ బాక్సులను కూడా ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైనబిఈఈ ఈఈఎస్ఎల్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 కోట్లకు పైగా ఇళ్లలో ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశామని, దీనివల్ల 30% విద్యుత్ ఆదా అయిందన్నారు. ఫ్రిక్షన్ లేని ఎనర్జీ ఎఫిషియంట్ అగ్రికల్చర్ మోటార్లను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగంలో ఇంధన పొదుపు ను ప్రోత్సహించామన్నారు. ఇండస్ట్రీలలో 'పెర్ఫార్మెన్స్ అచీవ్ అండ్ ట్రేడ్' (PAT) స్కీమ్ను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

మున్సిపల్ యాక్ట్ లో మార్పులు చేసి, కొత్త భవనాలకు ప్లాన్ సాంక్షన్ కావాలంటే తప్పనిసరిగా ఎనర్జీ ఎఫిషియంట్ ఎక్విప్మెంట్ వాడాలనే నిబంధనను తీసుకువచ్చామని, ఇప్పటికే దాదాపు 2000 నుండి 3000 భవనాలను గ్రీన్ బిల్డింగ్స్ గా గుర్తించామన్నారు. రాష్ట్రంలో గ్రీన్హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్రాన్ని కర్బన రహితంగా నెట్ జీరో కార్బన్ గా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో ఎక్కువగా మనం ఈ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీస్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సోలార్ రూఫ్ ప్రోత్సహించడం ద్వారా ఎనర్జీని ఆదా చేయడం, ట్రాన్స్మిషన్ లాసెస్ తగ్గించడం చేయొచ్చన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కూడా తీసుకురావడం జరిగిందని వివరిస్తూ ఇందులో భాగంగా రానున్న 5 సంవత్సరాల్లో 160 గిగావాట్ల లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే దాదాపు ఒక 100 గిగావాట్ల వరకు మనం వివిధ రంగాల్లో సాధించేందుకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించామన్నారు. నిర్దేశించుకున్న కాలానికి పూర్తి అయితే నెట్ జీరో లక్ష్యానికి దగ్గరయ్యే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థి దశ నుంచే ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు 1600 వరకు మనం ఎనర్జీ లిటరసీ క్లబ్స్ అని ఏర్పాటు చేసామన్నారు.

ఇంధన పరిరక్షణ, పొదుపు, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఏడాది వారోత్సవాలు నిర్వహించుకుంటూ చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలియజేశారు. ఏపీ జెన్కో సీఈవో, ఏపీఎస్ఈ సీఎం ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ద్వారా ప్రతి సంవత్సరం నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ అనేది సెలబ్రేట్ చేసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని విభాగాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. పాఠశాలల్లో ఎనర్జీ క్లబ్స్ ద్వారా విద్యార్థులలో యాక్టివిటీస్ చేయించామన్నారు. పరిశ్రమలు, ఎమ్మెస్ఎంఈలు, ఇతర ఇన్స్టిట్యూషన్స్, స్టేక్ హోల్డర్స్, రైతులకు కూడా ఎనర్జీ ఎఫిషియంట్ అప్లయన్సెస్, ఎనర్జీ సేవింగ్ డివైసెస్ మరియు ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్ మీద శిక్షణ, డెమోన్స్ట్రేషన్ నిర్వహించామన్నారు. అలాగే నెడ్ క్యాప్ (Nredcap) ఆధ్వర్యంలో ఈవీ (PAT) టెక్నాలజీ, ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల పై మూడు రోజుల ఎగ్జిబిషన్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. భారత దేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ వలె, రాష్ట్రంలో ఇంధన పొదుపు కార్యక్రమాలను అమలు చేసేందుకు ఎస్ఈసిఎం (SECM) స్టేట్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ యాక్షన్ ప్లాన్, ఎనర్జీ ఎఫిషియన్సీ పాలసీలోని





పారామీటర్స్ అన్నింటినీ ఇండస్ట్రీస్, డిస్కంలు, ట్రాన్స్ పోర్ట్, హౌసింగ్, బిల్డింగ్స్ మరియు మున్సిపల్ డిపార్ట్ మెంట్ వంటి వివిధ స్టేక్ హోల్డర్స్ తో కలిసి అమలు చేస్తున్నామని తెలిపారు. ఏపీసిపిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ అవార్డులు గెలుచుకున్న సంస్థలకు, షార్ట్ వీడియో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఇంధన పరిరక్షణ రంగంలో రాష్ట్రం నిరంతరం గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమన్నారు.

ఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ విజయానంద్ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి గత నాలుగు సంవత్సరాల నుండి అవార్డులు రావడం చాలా సంతోషకరమన్నారు. ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, ఏ పరిశ్రమ రావాలన్నా విద్యుత్ అవసరమని. అందుకే మనం విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని అన్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగం పెరగడం వల్ల ఖర్చు కొంత తగ్గుతున్నా, మన డిమాండ్ను అందుకోవాలంటే చాలా వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. చాలా చోట్ల మనకు తెలియకుండానే విద్యుత్ను వృథా చేస్తున్నామని, వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ వల్ల, ఆటోమేటిక్ స్టార్టర్లు పెట్టుకోవడం వల్ల నీరు అవసరం లేకపోయినా విద్యుత్ వృథా అవుతోందని ఉదహరించారు. అలాగే గృహాలు, కార్యాలయాలలో అవసరం లేకపోయినా లైట్లు, ఫ్యాన్లు వేస్తుంటామని.ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే అని అన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు రెండు జిల్లాల్లో వీధి లైట్లను రిమోట్ సహాయంతో ఎప్పుడైనా ఆన్ మరియు ఆఫ్ చేసే సౌకర్యం ప్రారంభించామని త్వరలో అన్ని జిల్లాలకు విస్తరించి ఇంధనాన్ని ఆదా చేద్దాం మని చైర్మన్ పి పుల్లారెడ్డి తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, బిల్డింగ్స్ కేటగిరీ, హోటల్స్ కేటగిరి, ఆర్టీసీ డిపోలు, బస్టాండ్ లు, ఇనిస్టిట్యూషన్ కేటగిరీలలో అవార్డులు, స్కూల్ పిల్లలకు షార్ట్ వీడియో కాంపిటిషేన్స్ లో కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి కింద రూ. 20,000, రెండో బహుమతి రూ. 10,000, మూడో బహుమతి గా రూ. 5,000 అందించారు. లిజారీ చేసినవారు: సంచాలకులు సమాచార పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్.

## 22 నుంచి స్టైపెండరీ క్యాడెట్ ట్రైని పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ

### 21 పోలీస్ శిక్షణ సంస్థలలో నిర్వహణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలీస్ నియామక ప్రక్రియలో ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైని పోలీస్ కానిస్టేబుల్స్ - సివిల్ ఏపీఎస్పీ విభాగాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం 2025 డిశంబరు 22 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 21 పోలీస్ శిక్షణ సంస్థలలో నిర్వహించనున్నారు. ఇందులో పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు, జిల్లా శిక్షణ కేంద్రాలు మరియు బెటాలియన్ ట్రైనింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులు 2025 డిశంబరు 21న తమకు కేటాయించిన శిక్షణ కేంద్రాలలో తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. అభ్యర్థులకు వారు కేటాయించబడిన జిల్లా లేదా బెటాలియన్ వివరాలు, అలాగే హాజరు కావలసిన శిక్షణ కేంద్రం వివరాలను ఇప్పటికే తెలియజేయడం జరిగింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయబడ్డాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అభ్యర్థులను ఆయా శిక్షణ కేంద్రాలకు పంపేందుకు సంబంధిత జిల్లా పోలీస్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఐపీఎస్, పోలీస్ శిక్షణకు సంబంధించిన అధికారిక వెబ్సైట్ను ప్రారంభించారు. అభ్యర్థుల సౌకర్యార్థం తమకు కేటాయించిన శిక్షణ కేంద్రం వివరాలను ఆన్లైన్ ద్వారా తెలుసుకునే వీలును కల్పించామని తెలిపారు. అభ్యర్థులు https://training.prismappolice.in వెబ్సైట్ను సందర్శించి వివరాలు పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా తెలియజేసిన సూచనలను కచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సూచించింది.

## నేడు రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో

● ఉండవల్లి క్యాంప్ ఆఫీసులో సిఎం చంద్రబాబు, కాకినాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తారు ● 54 లక్షల మందికి పైగా పిల్లల కు పోలియో చుక్కలు వేసేందు కు భారీ ఏర్పాట్లు ● జిల్లాలకు చేరిన 98,99,300 డోస్‌లు ● పర్యవేక్షకులుగా జిల్లాలకు నోడల్ ఆఫీసర్ల నియామకం ● ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్



అమరావతి : 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, కాకినాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల్ని తప్పకుండా వేయించాలన్న కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 54,07,663 మంది 5 ఏళ్ల లోపు పిల్లలకు 38,267 బూత్ లలో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందజేసిన 98,99,300 డోస్ లను ఇప్పటికే అన్ని జిల్లాలకు పంపించామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అన్ని జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమించామన్నారు. ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చి భాగస్వాములు కావాలని కోరారు. వైద్య శాఖ అధికారులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

**22, 23 తేదీల్లో ఇంటింటికీ 76,534 బృందాలు :** పలు ప్రాంతాల్లో తిరిగి పరిశీలించేందుకు గాను మొబైల్ బృందాలను ఏర్పాటు చేశారు. ప్రతి మొబైల్ బృందంలో ఒక మెడికల్ ఆఫీసర్ తో పాటు ఇద్దరు సభ్యులు ఉంటారు. ఈనెల 21 నుండి 23 వరకు మొబైల్ బృందాలు పర్యటిస్తాయి. ఈనెల 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి 5 ఏళ్లలోపు పిల్లలందరినీ పరిశీలించి, వారికి పోలియో చుక్కలు వేస్తారు. ఇంటిలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తే గుర్తుతోనూ, ఏ చిన్నారైనా మిస్ అయితే గుర్తు వేస్తారు. అన్ని ట్రాన్సిట్ పాయింట్లలో (బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రధాన ఆస్పత్రులు, మేళాలు, బజార్లు మొదలైనవి) ఈనెల 21 నుండి 23 వరకు ట్రాన్సిట్ బృందాలు పర్యటిస్తాయి. గుర్తించిన పలు ప్రాంతాలను (స్లమ్ములు, సంచార జాతులు, నిర్మాణ స్థలాలు, ఇటుక క్షేత్రాలు, ఇతర వలస ప్రాంతాలు) కవర్ చేయడానికి 1854 మొబైల్ బృందాలు పనిచేస్తాయి. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మేళాలు, బజార్లు, పర్యాటక ప్రదేశాలలో 1140 ట్రాన్సిట్ బూత్లను ఏర్పాటు చేశారు.

## స్త్రీ-శక్తి సమస్యలు వెంటనే పరిష్కరించాలి..!

### ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు




అమరావతిః రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి ప్రవేశపెట్టిన స్త్రీ-శక్తి పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, ఈ పథకం కారణంగా కండక్టర్లు, డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులుపైన గాని,పెరిగిన తీవ్రమైన పని ఒత్తిడి ని గాని పట్టించు కోవడంలేదు సరి కదా ఆర్టీసి తణీకి అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ విధినిర్వాహణలో జరుగుతున్న చిన్నచిన్న పొరపాట్లను కూడా క్షమించ కుండా కండక్టర్లపై కేసులు రాస్తుంటే డిపోమేనేజర్లు నిజానిజాలను పరిశీలించకుండా వాటిని ఆదారంగా తీసుకొని సస్పెండ్లు చేయడం,తీవ్రమైన పనిష్ మెంట్లు ఇస్తున్నారని ఇలా అయితే భవిష్యత్ లో కండక్టర్లు,డ్రైవర్లు డ్యూటీలు చేయడమే కష్టం అవుతుందని ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు అన్నారు. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఉమ్మడి జిల్లాల్లోని 15 డివిజన్లలో న్యాయపరమైన చిక్కుల కారణంగా నిలిచిపోయిన పదోన్నతుల సమస్యను వెంటనే పరిష్కరించి అర్హులైన ట్రాఫిక్ మెంటినెన్సు ఉద్యోగులకు మరియు ఇతర కేటగిరులఉద్యోగులందరికీ పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సుప్రీంకోర్టు యువ న్యాయవాదికి బిజినెస్ వరల్డ్ లీగల్ అవార్డు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: శుక్రవారం న్యూఢిల్లీ లో బిజినెస్ వరల్డ్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు న్యాయవాది బి. శ్రవంత్ శంకర్ బిజినెస్ వరల్డ్ లీగల్ 40 అండర్ 40 అవార్డు అందుకున్నారు. ఇది న్యాయ, వ్యాపార రంగాల మధ్య నిర్వహించే ఒక గౌరవప్రదమైన కాన్ క్లేవ్ కార్యక్రమం. ప్రతి సంవత్సరం 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన దేశవ్యాప్తంగా ప్రముఖ 40 మంది న్యాయవాదులను, సుదీర్ఘ నామినేషన్ ప్రక్రియ మరియు ఇంటర్వ్యూల ఆధారంగా, సీనియర్ అడ్వకేట్లు, కార్పొరేట్ జనరల్ కౌన్సెల్లు, ప్రముఖ లా ఫర్మ్ మేనేజింగ్ పార్ట్నర్లతో కూడిన ఎంపిక కమిటీ ద్వారా ఎంపిక చేసి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి న్యాయమూర్తి జస్టిస్ నజ్మీ వజీరీ భారతదేశం మాజీ అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్ జైన్ సహా అనేకమంది ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

సూర్య www.suryaa.com

# సినిమా

## ది స్క్రిప్ట్ క్రాఫ్ట్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్



ప్రతిభ గల రచయితలను ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందిన 'ది స్క్రిప్ట్ క్రాఫ్ట్' వెబ్ సైట్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ను నిర్వహిస్తోంది. ఈ ఫిలిం ఫెస్టివల్‌ను రెబల్ స్టార్ ప్రభాస్ ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏ ఫిలింమేకర్ అయినా ఈ షార్ట్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొన వచ్చు. 2 నిమిషాలకు మించిన నిడివి గల లఘు చిత్రాలను ఏ జానర్ లో అయినా పంపించవచ్చు. 90 రోజుల పాటు ఈ కాంటెస్ట్ జరగనుంది. ది స్క్రిప్ట్ క్రాఫ్ట్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం స్పెషల్ వీడియో ద్వారా తన విశెస్ అందించారు రెబల్ స్టార్ ప్రభాస్. ఈ కార్యక్రమం గురించి దర్శకులు సందీప్ రెడ్డి వంగా, నాగ్ అశ్విన్, హను రాఘవపూడి తమ స్పందన తెలియజేశారు. ప్రభాస్ మాట్లాడుతూ – ది స్క్రిప్ట్ క్రాఫ్ట్ నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఎంతోమంది న్యూ ఫిలింమేకర్స్ కెరీర్స్‌కు పునాదిలా మారబోతోంది. వెండితెరపై ప్రతి గొంతు వినిపించాలి, ప్రతి ఒక్కరి కల నిజం కావాలి, కొత్త కథల్ని చెప్పాలనుకుంటున్న ప్రతిభావంతులకు ది స్క్రిప్ట్ క్రాఫ్ట్ ఆహ్వానం అందిస్తోంది. అని అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లా డుతూ – ఫిలింమేకింగ్ ప్రాసెస్‌లో షార్ట్ ఫిలింస్ చేయడం మొదటి అడుగు. మీరు క్రియేటివ్ గా రాసుకునే స్క్రిప్ట్, దాన్ని అంతే పర్ఫెక్ట్‌గా తెరకెక్కించడం, రెండూ భిన్నమైనవి. సినిమా రంగంలోకి రావాలనుకునే ఔత్సాహిక ఫిలింమేకర్స్ కు ది స్క్రిప్ట్ క్రాఫ్ట్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ఒక మంచి వేదికగా చెప్పుకోవచ్చు అన్నారు.

## లవ్, ఎమోషన్, డ్రామా వంటి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో 'దండోరా'



వైవిధ్యమైన చిత్రం కలర్ ఫొటో, బ్లాక్ బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందించిన తాజా చిత్రం 'దండోరా'. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను మురళీకాంత్ తెరకెక్కించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న భారీ ఎత్తున విడుదల కాబోతోంది. వైవిధ్యమై ప్రమోషనల్ స్ట్రాటజీతో 'దండోరా' సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా రిలీజ్‌కు ముందే బిజినెస్‌ను పూర్తి చేసుకోవటం విశేషం. చిత్రాన్ని నైజాంలో మైత్రీ మూవీస్ సంస్థ రిలీజ్ చేస్తుంటే.. ఆంధ్ర, సీడెడ్, కర్ణాటక ఏరియాల్లో ప్రైమ్ షో రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో 200కు పైగా థియేటర్స్‌లో సినిమాను అథర్వణ భద్రకాళి పిక్చర్స్ గ్రాండ్ రిలీజ్ చేస్తోంది. ఓవర్సీస్‌లో అయితే డిసెంబర్ 23నే ప్రీమియర్స్ పడుతున్నాయి. మంచి అంచనాలతో క్రిస్మస్ సందర్భంగా విడుదలవుతోన్న 'దండోరా' సినిమా నుంచి శుక్రవారం రోజున మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సాంకేతికంగా మనిషి రోజు రోజుకీ ఎంతో ఎదుగుతు న్నాడు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు మంచి చదువులు చదువుకుని అమెరికాకు వెళ్తున్నారు. ఇంత డెవలప్‌మెంట్ అవుతున్నా.. సమాజాన్ని పట్టి పీడుస్తోన్న అంతర్గత సమస్యల్లో ప్రధానమైనది కులం. అలాంటి ఓ సెన్సిటివ్ విషయాన్ని కమర్షియల్ పంథాలో ఫన్నీగా ఆవిష్కరించారు డైరెక్టర్ మురళీకాంత్. ఇప్పటి వరకు విడుదలైన సాంగ్స్, టీజర్ సినిమాపై అంచనాలను పెంచాయి. తాజాగా విడుదలైన 'దండోరా' ట్రైలర్‌ను మరింత పెంచాయి. ట్రైలర్‌ను గమనిస్తే.. ఊరి బయట కొంత మంది శవాన్ని మోసుకెళ్తుంటారు. ఇంత దూరం శవాన్ని ఎందుకు మోసుకు రావాలని వారితో పాటు వచ్చే చిన్న పిల్లాడు అడు గుతాడు. దానికి వాళ్లు.. 'మన చావు పుట్టకులన్నీ ఆ ఊరి బయట రాసింద్రా ఆ దేవుడు..' 'విష్ణుగాడొచ్చి కాళ్లు పట్టుకున్నా పని కాదని సర్పంచ్ సాబ్ చెబుతున్నాడా అని నందుతో మురళీధర్ పాత్ర చెప్పగానే.. నువ్వు ఉన్నోడివి ఉండకుండా ఆ సర్పంచ్‌గానికి ఎందుకు చెప్పినావ్.. వాడేమన్నా పెద్ద లాడ్డా' అని నందు చెప్పటం.

## అన్ని సినిమాల్లో శంబాలా చాలా డిఫరెంట్



వెర్సటైల్ యాక్టర్ ఆది సాయి కుమార్ హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'శంబాల'. డిఫరెంట్ హారర్ ఎంటర్ టైనర్ గా రూపొందిన ఈ మూవీకి యగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందించారు. ఇప్పటికే శంబాలా నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేసి హైప్ క్రియేట్ చేశాయి. డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోచేయబోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాతలు రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి మీడియాతో ముచ్చటించి చిత్ర విశేషాలు చెప్పారు.

**ఈ సినిమా స్క్రిప్ట్ వినగానే మీకు నచ్చింది ఏంటి?**

స్క్రిప్ట్ కన్నా ముందు స్టోరీ. కథ బాగా నచ్చడంతో డివోషనల్, హారర్ ఎలిమెంట్స్ కనెక్ట్ కావడంతో వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి రంగంలోకి దిగాము. ముందుగా ఆది సాయి కుమార్ తో వేరే కథ అనుకున్నాం కానీ, ఇంతలో ఈ స్టోరీ రావడంతో ఆది సాయి కుమార్ తో ఈ సినిమా కంప్లీట్ చేశాము.

**బడ్జెట్ పరంగా ఎలా ముందుకెళ్లారు?**

ఈ రేంజ్ గా జనాల్లోకి పోతుందని అనుకోలేదు. మొదట కొంచెం బడ్జెట్ తక్కువగా ఉన్నప్పటికీ ఆ తర్వాత బడ్జెట్ పెంచి హై క్వాలిటీతో ఈ సినిమా ఫినిష్ చేశాము. ఈ స్టోరీ బాగా వర్కవుట్ అవుతుందని నమ్మి, ఈ కథపై ఇన్వెస్ట్ చేశాము.

**ఇప్పటివరకు ఎంతవరకు సేఫ్ జోన్ లోకి వచ్చారు?**

ఇప్పటికే జరిగిన బిజినెస్ తో సేఫ్ జోన్ లోకి వచ్చాము. శాటిలైట్, ఓటీటీ రైట్స్ ద్వారా 80 శాతం రికవరీ వచ్చేసింది. ఇంకో 20 శాతం రికవరీ బ్యాలెన్స్ అంతే. థియేట్రికల్ రన్ తో లాభాల్లోకి వస్తామని నమ్ముతున్నాం.

**ఆది మార్కెట్ తెలుగులోనే కాకుండా హిందీలో కూడా మంచి డిమాండ్ ఉంటుంది, శంబాలాకు ఎలా ఉంది?**

ఎస్, శంబాలాకు కూడా మంచి ఆఫర్స్ వచ్చాయి. హిందీ థియేట్రికల్ రిలీజ్ కూడా చేయడానికి ప్లాన్ చేశాము. తెలుగులో రిలీజ్ అయిన వారం రోజుల్లో శంబాలా హిందీ రిలీజ్ ఉంటుంది.

**ఇండస్ట్రీలో మీ బ్యాక్ గ్రౌండ్ ఏంటి?**

మాకు అంతకుముందే ఇండస్ట్రీతో అనుబంధం ఉంది. పెద్ద సినిమాల వీడియో డీవీడీస్ హక్కులు మా వద్ద ఉండేవి. అలాగే ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ గా పని చేశాము.

**దర్శకుడిపై మీ అభిప్రాయం ఏంటి?**

ఆయన షార్ట్ మేకింగ్, స్టోరీ టెల్లింగ్ చాలా బాగుంటుంది. ఇప్పటికే ఈ సినిమా థియేటర్ లో ఎలా ఉంటుందో చూశాము. చాలా బాగా వచ్చింది. మొదటి, రెండో షెడ్యూల్ తర్వాత చిత్ర బృందానికి చాలా కాన్ఫిడెన్స్ వచ్చింది. అన్ని ఎలిమెంట్స్‌తో చాలా బాగా అవుట్ పుట్ ఇచ్చారు.

**కంటెంట్ పరంగా ఎలా ఉంది?**

స్టోరీ పరంగా చూస్తే టోటల్ డిఫరెంట్ ఈ సినిమా. ఏ సినిమాతో దీనికి పోలిక లేదు. సినిమాకు బలం కంటెంటే.

**శ్రీ చరణ్ పాకాల సంగీతం గురించి ఏమంటారు?**

శ్రీ చరణ్ పాకాల సంగీతం మా సినిమాకు పెద్ద అసెట్. విజువల్ తో పాటు మ్యూజిక్ బాగా వచ్చింది. ఈ జోనర్ కి బాగా సెట్ అయ్యారు.

## బిజినెస్ మ్యాన్ ఆఫ్ ది సెంచరీగా "వృషభ"



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ "వృషభ". ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తోంది. ఈ నెల 25 "వృషభ" సినిమా గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని కన్నెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న "వృషభ" సినిమాను దర్శకుడు నందకిశోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. తాజాగా "వృషభ" సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఉన్న ఈ ట్రైలర్ ఇన్ స్టంట్ గా మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. "వృషభ" సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – బిజినెస్ మ్యాన్ ఆఫ్ ది సెంచరీగా పేరు తెచ్చుకుని వ్యాపార రంగంలో ఖ్యాతి సంపాదిస్తాడు ఆదిదేవ వర్మ (మోహన్ లాల్). ఈ లెజెండరీ బిజినెస్ మ్యాన్ కు శత్రువులు ఎక్కువే. కెరీర్ లో తిరుగులేని ఆదిదేవ వర్మ మానసికంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటాడు. అతనికి తన గత జన్మ జ్ఞాపకాలు గుర్తుకువస్తుంటాయి. ఆ జ్ఞాపకాల్లో రాజా విజయేంద్ర వృషభ (మోహన్ లాల్) అసమాన యోధుడిగా తన సామ్రాజ్యాన్ని, ప్రజల్ని కాపాడుకుంటూ ఉంటాడు. ఆదిదేవ వర్మ కొడుకు (సమర్జీత్ లంకేష్) సైకియాట్రిస్టులతో సంప్రదింపులు చేస్తూ, శత్రు దాడుల నుంచి తండ్రిని కాపాడుకుంటూ ఉంటాడు. ఆదిదేవ వర్మను వెంటాడుతున్నవి పునర్జన్మ జ్ఞాపకాలేనా, ఆ జ్ఞాపకాల్లోని రాజా విజయేంద్ర వృషభ గొప్పతనం ఏంటి, ఈ గతాన్ని, ఈ వర్తమానాన్ని కలుపుతూ కథ ఎలాంటి మలుపులతో సాగింది అనేది ట్రైలర్ లో ఆసక్తి కలిగించింది. హై టెక్నికల్ వ్యాల్యూస్, స్టార్ కాస్టింగ్ తో విజువల్ వండర్ గా "వృషభ" సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది.

## డిసెంబర్ 25న ప్యూర్ ఫియర్ అండ్ ఎడ్జ్-ఆఫ్-ది-సీట్ ఎక్స్‌పీరియెన్స్



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 25న చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది తెలిసిందే.. ముఖ్యంగా ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లను, హారర్ సీన్స్‌ను హార్ట్‌వీక్‌గా ఉన్న వాళ్లు చూడకూడదని మేకర్స్ నుంచి వార్నింగ్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ చిత్ర నిర్మాతలు 'ఈషా' వార్నింగ్ పేరిట శనివారం మరో వీడియోను విడుదల చేశారు. ఇప్పటి వరకు వచ్చిన హారర్ థ్రిల్లర్ జానర్‌లో వార్నింగ్ పేరిట ఇలాంటి వీడియోను విడుదల చేయడం ఇదే తొలిసారి. ఇదొక ఆసక్తికరమైన పాయింట్‌తో అల్లుకున్న భయపెట్టే కథ అనిపిస్తుంది. మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది అని ట్రైలర్ లో భయపెట్టిన ఈ చిత్ర దర్శకుడు ఈ వార్నింగ్ వీడియోలో మనుషుల్లాగే కొన్నిస్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. తరువాత అవి క్రమంగా ఆత్మలకు నిలయాలుగా మారుతాయి అంటూ ఈ తాజా వీడియోలో వార్నింగ్ ఇస్తున్నాడు.. ఈ ప్రత్యేకమైన వార్నింగ్ వీడియోలో కూడా ప్రేక్షకులు ఉలిక్కిపడే ట్విస్ట్‌లు పుష్కలంగా ఉన్నాయనిపిస్తుంది. దెయ్యాలు, ఆత్మలు ఇలాగే ఉంటాయేమో అంటూ సిరి చెప్పే డైలాగ్.. అందరిని ఒక్కసారిగా ఆత్మల గురించి అందరి మదిలో మెదిలేటట్టు చేస్తుంది. ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది.

## మోదీ బయోపిక్ "మా వందే"



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్‌ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్. సీహెచ్. "మా వందే" సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభ మైంది. రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా "మా వందే సినిమాలో చూపించబోతు న్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్న ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో రూపొందు తోంది. "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ రిలీజ్ చేయను న్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.

## పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన "బొమ్మ హిట్"



చైల్డ్ ఆర్టిస్టుగా పలు సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "బొమ్మ హిట్". ఈ చిత్రాన్ని అంజనీపుత్ర ఫిలింస్ బ్యానర్ లో ప్రొడక్షన్ నెంబర్ 1గా గుర్రాల సంధ్యారాణి నిర్మిస్తున్నారు. బొమ్మ హిట్ చిత్రంతో రాజేష్ గద్దం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పూజా యడం హీరోయిన్ గా నటిస్తోంది. కాగా ఈ చిత్రం నేడు పూజా కార్యక్రమాలతో హైదరా బాద్ లో ప్రారంభమైంది. అనంతరం మూవీ హైలైట్స్‌ను ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చిత్ర బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో అభినవ్ మణికంఠ మాట్లాడుతూ – ఇది హీరోగా నాకు రెండో సినిమా. ఫస్ట్ ఫిలిం వర్క్స్ జరుగుతున్నాయి. నేను నటించిన ర్యాంబో ఇన్ లవ్ వెబ్ సిరీస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది. బొమ్మ హిట్ సినిమా మంచి ఎంటర్ టైన్ మెంట్ తో సిచ్యువేషనల్ కామెడీతో వినోదాన్ని ఇస్తుంది. ఈ చిత్రంలో ఫన్ తో పాటు మంచి ఎమోషన్ కూడా ఉంది. ఈ మధ్య ఎంటర్ టైన్ మెంట్ మూవీస్ ను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. మా బొమ్మ హిట్ సినిమాను కూడా హిట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ రాజేష్ గద్దం మాట్లాడుతూ – బొమ్మ హిట్ మూవీతో నేను దర్శకుడిగా టాలీవుడ్ లోకి వస్తుండటం సంతోషంగా ఉంది. మా ప్రొడ్యూసర్స్ సంధ్యరాణి గారు ఎంతో సపోర్ట్ చేస్తున్నారు. నేను కొత్త దర్శకుడిని అని అనిపించడం లేదు. బొమ్మ హిట్ సినిమా ఎంటర్ టైన్ మెంట్ తో పాటు మంచి మెసేజ్ తో ఉంటుంది. ప్యాడింగ్ ఆర్టిస్టులు మా మూవీలో నటిస్తున్నారు.

## అంతా స్క్రిప్ట్ ప్రకారమే



కళ్యాణి ప్రియదర్శన్.. సినిమా బ్యాక్ గ్రౌండ్ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన హలో సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన అందంతో అందరినీ ఆకట్టుకుంది..ఆ తర్వాత కొన్ని చిత్రాలలో చేసిన ఈమెకు తెలుగులో అవకాశాలు తగ్గడంతో.. మళ్ళీ తమిళ్ , మలయాళం చిత్రాలకే పరిమితమైంది. చాలా రోజుల తర్వాత లోక చాప్టర్ 1 చంద్ర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది..కొత్తలోక అంటూ తెలుగులో ఈ సినిమాను విడుదల చేశారు. ముఖ్యంగా భాషతో సంబంధం లేకుండా మంచి ఆదరణ సొంతం చేసుకొని.. అత్యధిక కలెక్షన్లతో సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బీవీఎస్ రవి సాధారణంగా సూపర్ హీరో కాన్సెప్ట్ చిత్రాలు మన ఇండియన్ బాక్సాఫీస్ వద్ద చాలా తక్కువగా వస్తూ ఉంటాయి. అయితే అలాంటి చిత్రాలలో హీరోలకి మాత్రమే ఎవరికో అవకాశం లభిస్తుంది. అలాంటిది ఒక అమ్మాయికి సూపర్ హీరో కాన్సెప్ట్ లో నటించే అవకాశం రావడం అంటే నిజంగా అద్భుతం అనే చెప్పాలి..అలాంటి సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన కొత్త లోక సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరినీ మెస్మరైజ్ చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఇకపోతే అలాంటి ఈమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొని రివ్యూలే తమకు ఊపిరి పోసాయి అని , సినిమా షూటింగ్ మొత్తం ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారమే జరిగింది అంటూ అంటూ తెలిపింది. 2026 తాను దిగుతున్నాడు.. సాధారణంగా ఒక సినిమా విడుదలైంది అంటే చాలామంది ప్రేక్షకులు రివ్యూ చూసి థియేటర్ కి వస్తారన్న విషయం వాస్తవమే. ఈ క్రమంలోనే కొత్త లోక సినిమా విడుదలైనప్పుడు సూపర్ హీరోగా ప్రేక్షకులు తనను అంగీకరిస్తారో లేదోనని భయపడ్డ కళ్యాణి ప్రియదర్శన్.. సినిమా మొదటి ఫలితం వచ్చేవరకు గదిలో నుంచి బయటకు రాలేదట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044